





# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 31, మార్చి 2023 | 16 పేజీలు


## కమనీయం.. రాములోరి కళ్యాణం



ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సీతా రామలక్ష్మణులు, ఆంజనేయుల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచి వచ్చి పురోహితుల వేద మంత్రాల నడుమ కన్నులపండువగా కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపాలను ఏర్పాటు చేసి రంగురంగుల పూలతో అలంకరించారు. సీతారాముల కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ ఉత్సవాన్ని వీక్షించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్ర మాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సూర్యా పేట జిల్లా విద్యానగర్‌లో జరిగిన కళ్యాణంలో మంత్రి జగదీ శ్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

**ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి జగదీశ్‌రెడ్డి**

వివరాలు లోపలి పేజీల్లో...





## పది పరీక్షలపై సీసీ కెమెరాలతో.. నిఘా!

**పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు**

**జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలు**

**పరీక్షలు రాయనున్న 12,386 మంది విద్యార్థులు**



2 లో..

నడిగూడెం, ప్రభాతవార్త

పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిగావించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిఘాలో పది పరీక్షల నిర్వహణ అని ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 12,221 మంది, ప్రైవేట్ విద్యార్థులు 165 మంది మొత్తంగా 12386 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ నెల 14న జిల్లా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లకు విద్యాశాఖ అధికారులు శిక్షణ కూడా ఇచ్చారు. ఇన్విజిలేటర్లను నియమించి జాబితాలను సిద్ధం చేశారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు

**ఒకరు మృతి**

**అగ్నికి ఆహుతైన బస్సు**

**ప్రయాణీకులు సురక్షితం**

మునగాల, మార్చి 30 ప్రభాతవార్త : బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందారు.. ఇదే క్రమంలో ఒక్కసారిగా బస్సులో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణీకులు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడ్డారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని ఇందిరానగర్ వద్ద గురువారం చోటుచేసుకుంది.

2 లో..







2 లో..

## ఉపాధి హామీ కూలీల కూలి పెంపు

**ఏప్రిల్ 1 నుండి అమలు**

**జిల్లాలో 60 వేల కుటుంబాలకు ప్రయోజనం**

నల్లగొండ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త

ప్రభుత్వ హయాం నుండి నిరాటంకంగా నడుస్తున్న కేంద్ర పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని కుటుంబాల జీవనోపాధిని పెంపొందించడానికి దీనిని రూపొందించారు. దీని ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 100

## ఆహార భద్రత కార్డులో పేరుంటేనే ఆయుష్మాన్ భారత్‌కు అర్హత

**నేటితో ముగియనున్న గడువు**

16లో..







# పది పరీక్షలపై సీసీ కెమెరాలతో..నిఘా!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇక ఇన్విజిలేటర్లకు ఆర్డర్స్ పంపాల్సి ఉంది. ఏ ఉపాధ్యాయుడిని ఏ సెంటర్‌కు కేటాయించారో పేర్కొంటూ ఆర్డర్స్ పంపనున్నారు. ఎస్‌జిటిలు, పిఇటిలు, క్రాఫ్ట్ టీచర్స్‌కు మాత్రమే ఇన్విజిలేషన్ వేశారు. ఈ విషయంలో అధికారులు ఈసారి ఆచితూచి వ్యవహరించారని చెప్పక తప్పదు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జవాబు పత్రాలు, ఓఎంఆర్ షీట్స్ తదితర మెటీరియల్ ఆయా పరీక్షా కేంద్రాలకు చేరాయి. ఏ, బి రెండు సెట్ల ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను ఆయా పరీక్షా కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. ఈ నెల 24 నుండి హాల్‌టిక్కెట్లు ఎస్ఎస్‌సి బోర్డు వెబ్‌సైట్‌లో ఉంచారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్‌లను డౌన్‌లోడ్ కూడా చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బోర్డు నుండి ఒరిజినల్ హాల్‌టికెట్స్ కూడా ఆయా పాఠశాలలకు పంపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా విద్యుత్, మంచి నీటి సౌకర్యం పూర్తి స్థాయిలో కల్పిస్తున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. విద్యాశఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్‌టిసి బస్సులు కూడా నడపనున్నారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణలో భాగంగా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నారు. ఏప్రిల్ 3 నుండి 13 వరకు రోజుకొక పేపర్ చొప్పున పరీక్షలు జరగనున్నాయి. మొదటి, రెండవ ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేశారు. ఈ సారి నూరు శాతం సిలబస్ నుండి ప్రశ్నలు వస్తాయి. ఈ సంవత్సరం సబ్జెక్టుకు ఒక్క పేపర్ కావడంతో విద్యార్థులు ఎంతో జాగ్రత్తగా పరీక్షలు రాయాల్సి ఉంటుంది. గతంలో ఫస్ట పేపర్‌లో మార్కులు తక్కువగా వస్తాయని భావించిన నేపథ్యంలో సెకండ్ పేపర్‌లో కవర్ చేసుకునే అవకాశం ఉండేది. ఈ ఏడాది విద్యార్థులకు ఆ అవకాశం లేకుండా పోయింది. ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాసి మార్కులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఉపాధ్యా యులు కూడా ఆ విధంగా విద్యార్థులను మానసికంగా సిద్ధం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసేలా సన్నద్ధం చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం అధికారులు, కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సంగతి తెలి సిందే. ఎం డలు తీవ్రంగా ఉన్నందున విద్యుత్ సమస్య ఉత్పన్నం కాకుండా చూసు కోవాలని ఆమె అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమె రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటిని పరిశీలించాలని పేర్కొ న్నారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వర కు పరీక్షలు నిర్వహిస్తారు. సైన్స్ పేపర్ భౌతికశాస్త్రం మాత్రం ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు జీవశాస్త్రం 11:20 గంటల నుండి మధ్యా హ్నం 12:50 గంటల వరకు జరుగుతుంది.

సైన్స్ పరీక్షా సమ యంలోనే మార్పు ఉంటుంది. మిగిలిన పరీక్షలు మాత్రం 9:30 గంటల నుండి 12: 30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు హాల్‌టిక్కెట్‌లను చూపించి ఆర్ టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని మంత్రి సబిత వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఏడాది మా త్రం పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహ:ఇంచే విషయమై అధికారులు అ న్ని రకాల చర్యలు తీసుకున్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను కూడా నియమించారు. పరీక్షలు పారదర్శకంగా సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు

**(మొదటి పేజీ తరువాయి..)**

వివరాల్లోకి వెళితే మియాపూర్ డిపోకు చెందిన ఆర్‌టిసి రాజధాని బస్సు హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న క్రమంలో గురువారం ఇందిరానగర్ వద్ద ముందుగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో మురుగేష్ రాజన్(45)ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం బస్సును బలంగా ఢీకొట్టడ ంతో మృతుడు పక్కకు పడి బైక్ బస్సు కిందకు చేరడంతో రోడ్డు రాపిడికి పెట్రోల్ ట్యాంకర్ నుండి మంటలు చెలరేగడంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. ఇది గమనించిన బస్సులోని ప్రయాణీకులు ఒక్కసారిగా కేకలు వేస్తూ బస్సు డ్రైవర్‌ను అదుపు చేయడంతో బస్సు డ్రైవర్ బస్సును నిలిపారు. ఈ ప్రమాదం నుండి ప్రయాణీకులు హుటాహుటిన లగేజితో సహా బస్సు నుండి బయటకు దిగారు. ఈ ప్రమాదంలో ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. బస్సులో డ్రైవర్‌తో సహా 28 మంది ప్రయాణీకులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను మళ్లించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బస్సు మంటలను ఆర్పేందుకు చర్యలు తీసుకున్నారు. మురుగేష్ రాజన్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య శ్రీదేవి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ యాదవ్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐతో పాటు సీఐ ఆంజనేయులు కూడా చేరుకుని పరిశీలించారు.

# ఉపాధి హామీ కూలీల కూలి పెంపు

**(మొదటి పేజీ తరువాయి..)**

రోజుల వేతనంతో కూడిన ఉపాధిని ప్రభుత్వం అందిస్తుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు చెల్లిస్తున్న వేతనాలను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**ఏప్రిల్ 1 నుండి అమలు:**

జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు కూలి పెరుగుతుంది. ఉపాధి హామీ పథకం పనులకు దినసరి కూలి రేట్లను కేంద్ర ప్రభుత్వ ం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా కూలీలకు ప్రయోజనం చేకూరనుంది. ఇప్పటి వరకు కూలిలకు రూ. 257 చెల్లిస్తుండగా ఏప్రిల్ 1 నుండి రూ. 272 అందించనున్నారు. దీని ద్వారా జిల్లా పరిధిలోని 2,68,479 కుటుంబాలు ఉండగా 60 లక్షల మంది కూలీలు ఉన్నారు. ఇందులో 3,75,626 యాక్టివ్ జాబ్‌కార్డులు ఉండగా 60 వేల మంది కూలీలు ఉన్నారు. ఆయా కూలీలకు ఒక్కొక్కరికి రూ. 15 చొప్పున అదనంగా రానున్నాయి. ఏటా మార్చి నుండి జూన్ వరకు వ్యవసాయ పనులు తక్కువగా ఉండడంతో కూలీల సంఖ్య పెరుగుతుంది. దీని ద్వారా ఏప్రిల్ 1 నుండి పెరగనున్న దినసరి కూలితో ఎంతగానో ఆర్థికంగా లాభం చేకూరనుంది.

**మారిన విధానంతో తగ్గిన కూలీలు:**

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టస్(ఎన్ఎంఎంఎస్) విధానంతో ఇబ్బందిగా మారి కూలిల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది జిల్లాలో 2,68,479 కుటుంబాలు వంద రోజులు పూర్తి చేసుకుంటే ప్రస్తుతం కేవలం 60 వేల కుటుంబ సభ్యులు మాత్రమే పూర్తి చేయగలిగారు. గ్రామాల్లో చాలా మంది ఉపాధి కూలిలు ఆధార్ అనుసంధానం చేయకపోవడంతో ఉపాధి హామీ పనికి వెళ్లకుండా ఇతర పనులకు వెళ్తున్నారు. గతంలో కూలిలు పనిచేసిన వెళ్తున్నారు. గతంలో కూలిలు పనిచేసిన తరువాత పనుల కొలతలను వారం రోజుల తరువాత ఫోటోలు తీసుకునే వారు. ప్రస్తుత విధానం అలా కాకుండా ప్రతి రోజు రెండు సార్లు ఫోటోలు తీసి ఆన్‌లైన్ చేయాల్సిన పరిస్థితి. ప్రస్తుతం వేసవి కావడంతో ఉదయం వచ్చిన కూలిలు వారి కొలతల ప్రకారం పనులు చేసుకుని వెళ్తున్నారు. దీని వల్ల ఉదయం తీసుకున్నప్పటికీ మధ్యాహ్నా సమయం మళ్లీ కూలిలు పనుల వద్దకు వెళ్లి వారి తీసుకోవడం కష్టంగా మారింది. ఒక్క పనిని రెండేసిమార్లు తీయడం ఇబ్బందిగా మారిందని ఉపాధి సిబ్బంది పేర్కొంటున్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ టౌన్, మార్చి 30 - ప్రభాతవార్త:*

శ్రీరామనవమి సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ రామచంద్ర మూర్తి, సీతాదేవి కల్యాణ మంటపాల్లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. పాల్వంచ భజనమందిరం రామాలయంలో, బొల్లోరిగూడెం రామాలయంలో, పురాతన దేవాలయం వద్ద, రాహుల్‌గాంధీ నగర్‌లో, పాత పాల్వంచ



ఆంజనేయస్వామి దేవాలయంలో కల్యాణ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఈవో రజనీకుమారి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎన్‌పీ నాయుడు, కొతత్వాల సత్యనారాయణ, పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, పొందూరి నరసింహారావు, వేణు, గజ్జి శ్రీను, బానయంక్ చారీ, సముద్రాల వెంకటేశ్వర్లు, బాడిశ శంకర్‌రావు, గల్లా శోభన్‌బాబు, హర్ష లు పాల్గొన్నారు.



# విద్యానగర్‌లో కన్నులపండుగగా సీతారాముల కళ్యాణం

## ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**సూర్యాపేట, మార్చి 30, ప్రభాతవార్త:**

విద్యానగర్ బేబిమూన్ పాఠశాల వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం వేడుకలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీలను అభినందనలు తెలిపారు. ఎక్కువగా విద్యావంతులు, వ్యాపారులు వుండే విద్యానగర్ నందు అన్ని పండుగలను ఐక్యమత్యంతో నిర్వహించుకోవడం హర్షణీయమని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు సవరాల సత్యనారాయణ, లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ చిలుముల శ్రీనివాస్‌రెడ్డిలకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పార్టీ జిల్లా నాయకులు గండూరి పావని కృపాకర్‌కుక మంత్రి అభినందనలు తెలిపారు. వాసవి యూత్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వాంకుడోత్ పద్మ, రాచకొండ శ్రీనివాస్, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, బెజగం ఫణి, వంగవీటి రమేస్ పాల్గొన్నారు.

# స్వామివారి పల్లకి మోసిన చీమల

*ఇల్లెందు రూరల్, మార్చి 30 - ప్రభాతవార్త:*

ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గ్రామంలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల వెంకటేశ్వర్లు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని నవమి విశిష్టతను భావితరాలకు వివరించారు. శ్రీరాముడు తండ్రి మాట జవదాటని కుమారుడని, రాజ్యాన్ని రామరాజ్యంగా మార్చిన గొప్ప కలియుగ పురుషుడు శ్రీరాముడని అన్నారు. తను ఎన్నో కష్టాలను ఎదుర్కొని అరణ్యవాసాన్ని పూర్తి చేసుకొని పట్టాభిషేకాన్ని పురస్కరించుకున్న రోజునే మనం శ్రీరామనవమిని జరుపుకుంటామని అన్నారు.

# వాకింగ్ పీపుల్స్ మార్చ్‌లో ఇల్లెందు వాసి

*ఇల్లెందు రూరల్, మార్చి 30 - ప్రభాతవార్త:*

వాకింగ్ పిపుల్స్ మార్చ్‌లో ఇల్లెందు వాసి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కల్తీ వెంకట్ పాల్గొన్నారు. భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న వాకింగ్ పీపుల్ మార్చిలో తన బృందంతో పాల్గొన్నారు. ఈ వాకింగ్ పీపుల్ మార్చిని వాయిదా వేసి కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క బెల్లంపల్లి నిర్వహిస్తున్న నవమి వేడుకల్లో పాల్గొన్నారు.

# టిప్పర్ ఓనర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నవమి వేడుకలు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:*

మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద టిప్పర్ ఓనర్స్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై వెళ్తున్న ప్రజలకు, భక్తులకు పానకం, మజ్జిగ, పులిహోర అందజేశారు. ఈ కార్యక్రమంలో లాలు, సాయిబాబు, వెంకటేశ్వర్లు, రాము, నాగరాజు, ప్రేంకుమార్, లెనిన్, వరుణ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణంలో పాల్గొన్న ఎడవల్లి కృష్ణ

*పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:*

శ్రీరామనవమి రోజున జరుపుకునే సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా పాల్వంచ బొల్లోరిగూడెం కాలనీలోని రామాలయం, మార్కెట్ ఏరియాలోని రామాలయం, సీ కాలనీ గేట్ ఆంజనేయ స్వామి గుడి, నటరాజ్ సెంటర్ ట్రాలీ యూనియన్‌లు ఏర్పాటు చేసిన కల్యాణానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. ప్రజలందరూ నవమి పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణలు పాల్గొన్నారు.

# కన్నులవిందుగా సీతారాముల కళ్యాణం

నిడమనూరు, మార్చి 30 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నిడమనూరు, రాజన్నగూడెం, పార్వతీపురం గ్రామాల్లోని శ్రీ కోదండరామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని కన్నులవిందుగా తిలకించారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులు తలంటుస్నానాలను ఆచరించి శ్రీ కోదండరామస్వామి ఆలయాలకు వెళ్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. మహిళా భక్తులు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం పులిహోర, వడపప్పు, పానకం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కోరిన కోరికలు తీరాలని శ్రీరాముడిని వేడుకున్నారు. శ్రీరామనవమి ప్రాధాన్యతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపిపి బొల్లం జయమ్మ, ఉన్నం చిన్నవీరయ్య, మేరెడ్డి వెంకటరాహుల్, బొల్లం బాలయ్య, పీరయ్య, బొల్లం రవి, పొట్టుముత్తు లక్ష్మయ్య, సాయి



బాబు, కోమటి వెంకన్న, విశ్వనాధుల రమేష్, ఉన్నం వెంకన్న, భాస్కర్, లింగయ్య, వెంకటయ్య, శివ, అశోక్, సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమిస్తే లక్ష్యసాధన తేలిక

నల్లగొండ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త

విద్యార్థి దశ చాలా కీలకమైందని ట్రస్మా రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక న్యూస్ స్కూల్‌లో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే జీవితంలో అనుకున్నది సాధిస్తారన్నారు. పదవ తరగతి పరీక్షలు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల చైర మ్న్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని గుర్తిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్టు జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడి ్డ, గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, అలుగుబెల్లి స్పందన,



ఉపాధ్యాయులు ఫాతిమా, పర్వత్‌రెడ్డి, మల్లారెడ్డి, నగేష్, లింగయ్య, స్వామి, వెంకటయ్య, లక్ష్మణ్, నిరూప, జగన్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో సీతారామచంద్రుల కళ్యాణం

చింతపల్లి,30మార్చి, ప్రభాతవార్త:



తెలంగాణా ఏర్పాడ్డాక సొంత రాష్ట్రం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విలసిల్లుతోందని నల్లగొండ జిల్లా స్టాండింగ్ కమిటి చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండలంలో గొల్లపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రుల కళ్యాణ వేడుకలను ప్రవీణ వెంకట్‌రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామయ్య చల్లని దీవెలనతో ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొల్పారని ఆయన పేర్కొన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఊరూరా జరుపుకుంటున్న ఈ వేడుకలలో అందరూ పాల్గొని సీతారాముల దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి , నాంపల్లి మండలం ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, చింతపల్లి మండల రైతుబంధుఉజ్జినని విద్యాసాగర్‌రావు, ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు దెంది వెంకట్‌రెడ్డి, పూల యాదయ్య, చింతకుంట్ల విజయ్, ఉడుత అక్రం యాదవ్, గుండెబోయిన శ్రీశైలం యాదవ్, నక్కమోని ప్రేమలత పరమేష్, ఆలంపల్లి వెంకటయ్య, గండేటి వెంకటయ్య, అనంతుల మల్లేష్, దండేకారి ప్రసాద్, చందర్‌నాయక్, మేకల వెంకటయ్య, సిమర్ల శ్రీను యాదవ్, ఉడుత శంకర్ యాదవ్, ఆరెకంటి మురళి, గొల్లపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సంక్షేమ పథకాలు

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,30మార్చి, ప్రభాతవార్త:



సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా పనిచేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వల్లపురెడ్డి , మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు, అర్వపల్లి నరసింహ, ముత్యపు రావు, తోటకూరి పరమేష్, ఎర్ర యాదగిరి మద్దిమడుగు కరణయ్య, రహీం, శ్రీను, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

శాలిగౌరారం, మార్చి 30 ప్రభాతవార్త



మండలంలోని గురజాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం సీతారాముల కళ్యానం భక్తజనం మధ్యలో కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ ్వర్యంలో లయన్ కందుకూరి భీష్మాచారి – కళావతి దంపతులు పులిహోర, ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. వెంపటి విజయ లక్ష్మి జ్ఞాపకార్థం భర్త రాములు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మారం సువర్ణ, మారం వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ గుండా శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆలకుంట్ల వెంకన్న, మారం శతృజ్ఞరెడ్డి, గోనారెడ్డి, మారోజు వెంకటాచారి, కందుకూరి భీష్మాచారి, మూడ రమేష్, వెంపటి సైదులు, ఉడుగు పాపయ్య, దీకొండ శేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణోతత్సవాలు

మేళ్లచెరువు, మార్చి 30 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం సీతారాముల కళ్యాణోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. నక్కా నర్సిరెడ్డి సత్రం రామాలయంలో, నాయుళ్ల బజారు రామాలయంలో, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో, మైహోం శ్రీనగర్ కాలనీలో, మడలంలోని అన్ని గ్రామాల్లో ఉత్సాహభరితంగా మేళతాళాలతో భజన కోలాటాలతో ఊరేగింపులు, కళ్యాణ మహోత్సవములు, అన్నప్రసాద వితరణలు, వివిధ సాంస్కృ తిక కార్యక్రమాలు కన్నులపండుగగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తి శర్మ, భాను కిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, విష్ణు వర్ధనశర్మ, ధనుంజయశర్మ, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం

చండూరు,30మార్చి, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో గల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అదేవిదంగా లక్కినేని గూడెంగల ఆంజనేయస్వామి ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం నిర్వహించారు. చండూరు మున్సిపాలిటీలో పెరుమాళ్ల ఆంజనేయ స్వామి ఆలయంలో గుండూరి జనార్థన్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కాళ్యాణోత్సవ వేడుకలలో ఆలయ పూజారులు కందాల కృష్ణమాచార్యులు ,బవండ్ల కొండయ్య, చెరువెల్లి హరికృష్ణ శరన్మ, చెరువెల్లి ప్రవీణ్ శర్మ, నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, గుండూరి నగేష్, లక్ష్మణ్ రావు, పులిపాటి ప్రసన్న, కొత్తపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం

కనగల్, మార్చి 30 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం సీతారాముల కళ్యాణం భక్తజనం మధ్యలో కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులు తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కోరిన కోరికలు తీరాలని శ్రీరాముడిని వేడుకున్నారు. శ్రీరామనవమి ప్రాధాన్యతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ఘనంగా రాములోరి కళ్యాణం

మిర్యాలగూడ క్రైం, మార్చి 30 ప్రభాతవార్త

ఏకపత్నీవ్రతుడు, తండ్రి మాట జావదాటని అదర్శపురుషుడు శ్రీరామచంద్రుడు చూపిన దారిలో నేటి యువత పయణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం శ్రీరామనవమి



పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రెడ్డికాలనీలోని సమ్మిడి వనజవీరారెడ్డి కళ్యాణమండపంలో శ్రీరాముని కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అలయకమిటి నిర్వాహకులు అయనకు అలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసిన అయనకు వేదపండితులు వేదమంత్రోచరణల మధ్య అశీర్వచనలు అందజేశారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు



స్వీకరించారు. మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ బత్తుల లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, అలయ కమిటి అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు బొజ్జా మోహన్‌రెడ్డి, గార్లపాటి పండిత్‌రెడ్డి, కందట్ల అశోక్, అర్థకాకార్యదర్శి పుట్టా దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీరామ నవమి పురస్కరించుకొని గురువారం పట్టణం లోని వాడవాడలలా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచరణల నడుమ శాస్త్రోక్తంగా స్వామి వార్ల కళ్యాణం చూసి తరించేందుకు మంటపాల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు రాగా బెల్లం పానకం, పులిహోర, అన్నదానం చేపట్టారు.

**అన్నదానం చేస్తున్న: ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ**

శ్రీరామనవమిని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల్లో జరిగిన శ్రీసీతారముల కళ్యాణ మహోత్సవంలో నియోజకవర్గ బిఅర్ఎస్ యువ నాయుకులు, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా



గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌జైలురోడ్డులో గల మహాలక్ష్మి అమ్మవారి అలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్, బిఅర్ఎస్ యువజన నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోడి వెంకటయ్యయాదవ్, సక్రునాయక్, వార్డు ఇంచార్జ ఘంటా శ్రావణ్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు శ్రీనివాస్, కృష్ణకాంత్‌నాయక్,

# శ్రీరాముడు చూపిన మార్గంలో పయనించాలి

త్రిపురారం, మార్చి 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఅర్ నాయకత్వంలోని టిఅర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, అయురోగ్యాలు, భోగభాగ్యాలతో సౌఖ్యంగా ఉండేందుకు రామరాజ్య స్థాపనే ధ్యేయంగా నీతి, ధర్మాలతో ఉండాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని లోక్యాతండా గ్రామంలో గ్రామస్తులు, దాతల సహకారంతో నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ట్రైకార్డ్ చైర్మన్



ఇస్లావత్ రాంచందర్‌నాయక్, నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, టిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, డిసిసిబి డైరెక్టర్ జయరాంనాయక్, సర్పంచ్ ధానావత్ హన్మంతునాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలయ కమిటి సభ్యులు అయనను అలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా శ్రీరామనవి పర్వదినం సందర్భంగా బొర్రాయిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనావత్ సుశీల్‌నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, చెవుల రామయ్యయాదవ్, నాయకులు బిక్షనాయక్, రాయనబోయిన వెంకన్నయాదవ్, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, కాంతారావు, దన్నునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి లోక్యాతండాలోని నూతన దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# శ్రీరామనవమి వేడకలు..మహా అన్నదానం

త్రిపురారం, మార్చి 30 ప్రభాతవార్త

అదర్శ సమేత శ్రీరామచంద్ర ప్రభు కళ్యాణ వేడుకలు గురువారం మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో కన్నుల పండుగగా, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే శ్రీరాములోరి కళ్యాణం ఊరువాడ అత్యంత భక్తిశ్రద్ధలతో వేదపండితుల వేదమంత్రోచరణల మధ్య అశేష భక్తజన కోటి మధ్య నిర్వహించారు. కోళ కళ్యాణార్థ



నిర్వహించే నవమి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయాలను సుందరంగా అలంకరించిం, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దాతల సహకారంతో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అలయ కమిటి చైర్మన్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సిఐ సురేందర్‌రెడ్డి, అర్యవైశ్య సంఘం సభ్యులు మంచికంటి సుధాకర్, పొలిశెట్టి యాదగిరి, నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సీతారాముల కళ్యాణం

వేములపల్లి, మార్చి 30 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వేములపల్లి మండలవ్యాప్తంగా సీతారాములకళ్యాణాన్ని అత్యంత వైభవాన్ని, కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయాలవద్ద పెద్ద కళ్యాణ మండపాలు ఏర్పాటుచేసి అందంగా ముస్తాబు చేశారు. సీతారాముల కళ్యాణం కనులారా వీక్షించేందుకు భక్తులు, మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు లడ్డుప్రసాదం, పులిహోర ప్రసాదం, వడపప్పు, పానకం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆమనగల్లుతోపాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన



సీతారాముల కళ్యాణంలో పిల్లల సందీప్, ఎల్గపెల్లి వెంకటేశ్, బంటు రామాంజి, దామెర్ల వెంకటయ్య, నాలాబాలా సత్యం, మధ్యబోయిన శ్రీను, దండం శ్రీను, కృష్ణయ్య, సతీష్, మంగయ్య, యాదగిరి, వాకిటి నరేష్, బంటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తా:

-ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ



మిర్యాలగూడ అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో వాకింగ్ ట్రాక్, గ్రౌండ్ అభివృద్ధి పనులను గురువారం ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్, బిఅర్ఎస్ జిల్లా యువజన కాంగ్రెస్ నల్లమోతు సిద్ధార్థ పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎన్నో అందుతున్నాయన్నారు. పట్టణంలోని వార్డు ప్రజలు, వాకర్స్ అసోసియేషన్ క్రీడాకారుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రౌండ్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బిఅర్ఎస్ పార్టీ ఇంచార్జ ఘంటా శ్రావణ్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు సక్రునాయక్, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కన్నెబోయిన వెంకటేశ్వరుల్లయాదవ్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీడ్కోలు వేడుకలు

మిర్యాలగూడ క్రైం, మార్చి 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని అబ్యాస్‌టెక్నోస్కూల్‌లో గురువారం పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేసి పలువురిని అలరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ బాలాజీనాయక్, పాఠశాల నిర్వాహకులు వంగాల నిరంజన్‌రెడ్డి, పుష్పలతలు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు. విద్యార్థుల ఉన్నతికి తమవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాండురంగం, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాత్మిక జీవన విధానం క్రమశిక్షణకు మార్గం



మిర్యాలగూడ రూరల్, మార్చి 30 ప్రభాతవార్త

అధ్యాత్మిక జీవన విధానం, క్రమశిక్షణకు మార్గమని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మా రెడ్డి (బి ఎల్ అర్) అన్నారు. గురు వారం మిర్యాల గూడ మం డలం యాద్గార్‌పల్లిలో శ్రీరామ అల యంలో హిందూ ఉత్సవ కమిటి ఏర్పాటు చేసిన శ్రీరామనవమి వేడుకలకు అయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ ఉదయాన్నే నిద్రలేవటం, స్నానం చేసి భక్తిశ్రద్ధలతో ఇష్టదైవ్యాన్ని పూచించడంతో పాటు సమయానుకూలంగా పనులు ప్రారంభిస్తే అర్థికాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటమ్మ, అర్చకులు పోలోజు నర్సింహ్మాచారి, దయాకర్, నవీన్, శివ, అనిల్, అంజి. రామకృష్ణ, వెంకటాచారి, శ్రీనివాస్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని

## ఫంక్షన్ హాల్ ప్రారంభం

*మునగాల, మార్చి 30 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను గురువారం సర్పంచ్ పందిరి కళావతి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర ్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో స్వంత ఖర్చులతో ఫంక్షన్ హాల్‌లో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో శుభకార్యాలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి, నాగరాజు, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులవిందుగా సీతారాముల కళ్యాణం



*నడిగూడెం, మార్చి 30 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని కన్నులవిందుగా తిలకించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులు తలంటుస్నానాలను ఆచరించి శ్రీ కోదండరామస్వామి ఆలయాలకు వెళ్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కోరిన కోరికలు తీరాలని శ్రీరాముడిని వేడుకున్నారు. శ్రీరామనవమి ప్రాధాన్యతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. వేణుగోపాలపురం, కరివిరాల, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, రామాపురం, తెల్లబెల్లి, చాకిరాల, శ్రీరంగాపురం గ్రామాల్లోని ఆలయాల్లో కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



*కోదాడ రూరల్, మార్చి 30 ప్రభాతవార్త*

విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభమవుతుందని విజయీభవ ట్రస్టు వ్యవస్థాపకులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ పేరొ ్కన్నారు. గురువారం శ్రీ స్కూల్‌లో విద్యార్థులకు పరీక్షల్లో భయం లేకుండా సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినిప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. విద్యాభ్యాసంలో పరీక్షలు సహజమని, వాటిని ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉత్సాహంగా ఉండాలన్నారు. లాఫింగ్ థెరపి, యోగ, ఆరోగ్య సూత్రాలు, ఏకాగ్రత, మేథోశక్తి పెంచుకునే మార్గాలను సూచించారు. ప్రతి దశలో ఎదురయ్యే విజయాలను, సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములను దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 30:*

హాలియా మున్సిపాలిటీలోని రామాలయంలో గురువారం నిర్వహించిన శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో సీతారాములను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డిదీప్తి ఏర్పాటు చేసిన ప్రసాదం, పానకాన్ని అయన భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, కుక్కడల అంజపనేయులు, గౌని రాజారమేష్ యాదవ్, వెంపటి శ్రీను, జూపల్లి శ్రీనివాస్‌లు, పొదిల కృష్ణ, నామని సుధాకర్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, పాండునాయక్, గడ్డం రమణయ్యా, కుందూరు శ్యాం, ఏసురాజు మల్లారెడ్డి, అనందన; నర్సింహ, వసంత్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు

*అనంతగిరి, మార్చి 30 ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని లోకకళ్యాణార్థం నిర్వహించారు. వాయిలసింగవరం గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకళ్యాణార్థం మంచిని పెంపొందించే ఉద్దేశ్యంతో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరు ధర్మమార్గంలో పయనించాలన్నారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ధర్మాన్ని రక్షించడం ద్వారా సరైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. అనంతరం అన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రత్యేక పూజలు: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వాయిలసింగారం, బొజ్జగూడెం తండా గ్రామాల్లోని రామాలయాల్లో కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, వైస్



ఎంపిపి దారావత్ రామా, నాయకులు కంటు వేణు, గద్దె రామారావు, దారావత్ సైదులు, ఉపసర్పంచ్ హరిప్రసాద్, బలరాం, వీరబోయిన నాగరాజు, తుంగం సురేందర్, కాంపాటి బాలకృష్ణ, వీరబోయిన సైదులు, చుండూరు సాంబశివరావు, బూడిగ వెంకటేశ్వర్లు, ఆకారపు ముత్తయ్య, సిరాపురపు నాగయ్య, కంటు సైదులు, రేపూరి సురేష్, కలకొండ వెంకటి, నెమ్మాది సాయిరాం, కంటు నాగరాజు, మల్లబోయిన సైదులు, అల్లు శేషయ్య, తెలగపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణం

*మునగాల, మార్చి 30 ప్రభాతవార్త*

శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవాన్ని గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



ఈ సందర్భంగా రాములోరి కళ్యాణాన్ని మునగాల, ముకుందాపురం, ఆకుపాముల, మాధవరం తదితర గ్రామాల్లో వేడుకలను గ్రామస్తులు నిర్వహించారు. మండల పరిధిలోని మాధవరంలో గ్రామ సర్పంచ్ దంపతులు, మండల కేంద్రంలో ఎస్ఐ లోకేష్ యాదవ్ దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. ఈ కళ్యాణ వేడుకలను అర్చకులు కందాల శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్ధం శ్రీ సీతారాముల కళ్యాణం

*కోదాడ రూరల్, మార్చి 30 ప్రభాతవార్త*

తెలంగాణ ఏర్పడ్డాక స ్వంత రాష్ట్రంలో నిత్య కళ్యాణం పచ్చతోరణాలతో తెలంగాణ ప్రాంతమంతా విరాజిల్లుతుందని ఎమ్మెల్యే బొల్లం



మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకుని తమ్మర సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని భవానినగర్ వరసిద్ది వినాయక దేవాలయం వద్ద నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవం, 12, 14, 29 వార్డులలో నిర్వహించిన సీతారామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొల్పారన్నారు. సర్వతమ సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణలో ఊరూరా జరుపుకుంటున్న శ్రీరామనవమి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సీతారాముల దీవెనలు పొందాలన్నారు. హక్కుల కంటే భాద్యత గొప్పదని రామతత్వం, కష్ట కాలంలో నడుస్తుంది సీతతత్వం. కుటుంబ భాద్యత పంచుకుంటుంది లక్ష్మణతత్వం, ప్రతి అడుగులో మంచిని గ్రహించాలనే రామాయణ పరమార్ధం అదే రామాయణం మనకు ఇచ్చే ఆదర్శ సందేశమని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కల్యాణోత్సవం

*కోదాడ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త*

రెండవ భద్రాద్రిగా ప్రఖ్యాతిగాంచిన తమ్మరలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఎదుర్కోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపి ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ



అర్చకులు వేద పండితులు స్వామి వార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం కత్రం వంశీయులు స్వామి వార్లకు తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కనగాల శ్రీధర్ వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 30:*

హాలియా సీతారామచంద్రస్వామి అలయం, అనుముల మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి కళ్యాణాన్నిఅంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిం చారు. హాలియా రామాలయంలో నిర్వహిం చిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పిం చారు. అంతకు ముందు షిరీడీ సాయిమందిరం నుంచి ఊరేగింపుగా రామాలయానికి తలంబ్రాలను తీసుకువచ్చారు. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి భక్తులకు ప్రసాదాన్ని సమకూర్చారు. కార్యక్రమంలో అలయ అధ్యక్షులు మేడేపల్లి మోహన్‌రావు, కార్యదర్శి సుధాకర్‌రడెడ్డి, కోశాధికారి మంచుకొండ శ్రీనివాస్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, గౌరవ అధ్యక్షులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయగౌడ్, చిట్టిపోలు యాదగిరి, గౌని రాజారమేష్‌యాదవ్, చెరుపల్లి ముత్యాలు, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, తేలోపలు శేఖర్, సక్రునాయక్, సురభి రాంబాబు, పాంపాటి శ్రీనివాస్, బందిలి సైదులు కొమ్మనబోయిన శక్కుర్, చెన్నయ్య, రాము, వీరమళ్ల కృష్ణయ్య, మందా నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, అంజనేయులు,



నరేందర్‌రావు, సైదచారి, సముద్రాల శ్రీనివాస్, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రాముల వారి లడ్డు ప్రసాదం పంపిణీః మాలియాలోని సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ ఉత్సవాలలో భక్తులకు శ్రీ భద్రాద్రి రాముల వారి లడ్డు ్రసాదాన్ని ట్రైం పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రడెడ్డి అధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

**తుంగతుర్తి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవస్తానంలో గురువారం సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణంలో జెడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు దంపతులు పాల్గొని తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి రామాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాములోరి కథను వివరిస్తూ కళ్యాణం జరిపారు. సీతారాముల కళ్యాణం లోక కళ్యాణార్థం నిర్వహించడబడుతుందని ఈ కళ్యాణాన్ని చూసిన వారి జన్మ సార్థకం అవుతుందని కళ్యాణాన్ని



కనులారా చూసే అదృష్టం మనకు కలగడం పూర్వజన్మ సుకృతం అని వేద పండితులు తెలిపారు. కళ్యాణ మండపాన్ని రంగురంగుల పూలతో అలంకరించి షామియానాలు వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని తిలకించారు. అనంతరం అన్నదాత గాజుల లక్ష్మణ్ కీర్తి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, ఆలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోపగాని వెంకన్న, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# జాజిరెడ్డిగూడెంలో వైభవంగా రాములోరి కళ్యాణం

**అర్వపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అన్ని గ్రామాల దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో శ్రీ రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహా స్వామి దేవాలయానికి తరలించి కన్నుల పండుగ శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి కళ్యాణ మండపాన్ని



రంగురంగుల పూలతో అలంకరించి, షామియాలను వేసి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని వీక్షించారు. అనంతరం పులిహోర, ప్రసాదాలు, వడపప్పు, పానకాన్ని పంపిణీ చేశారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆనంద్ దీక్షితులు, పవన్ అయ్యంగార్, గ్రామస్తులు పజ్జూరి మోహన్‌రెడ్డి, గుడిపల్లి సోమిరెడ్డి, సుతారపు సోమశేఖర్, తాటిపాముల జలందర్, పున్న హరిప్రసాద్, దాసరి సోమయ్య, సైదులు, కిరణ్, కీర్తి వెంకటేశ్వర్లు, కుంబం మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంబం యాగయ్య, కర్నాటి రంగయ్య, మొగలబోయిన శేఖర్, పాక వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామ కళ్యాణం



**నూతనకల్, ప్రభాతవార్త:**
తెలంగాణలో రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం గురువారం వేద పండితుల నడుమ ఆశేష భక్తులెల్లరు కనులారా వీక్షిస్తూ ఉండగా సర్పంచి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ కనకటి వెంకన్న ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వజారోహణ కళ్యాణోత్సవంలో భాగంగా గరుడ ముద్దను ఎగురవేడయం ఇక్కడి పరిపాటి, ఎగురవేయ బడిన గరుడ ముద్దను అందుకుని ఎవరైతే ఆ గరుడ ముద్దను సేవిస్తారో వారికి వారి కుటుంబానికి మంచి జరగడమే గాక సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని దృడ విశ్వాసం. ఈ కార్యక్రమంలో అనంతరం స్వామి



వారి కళ్యాణం అత్యతంత వైభవంగా అశేష భక్త జనం చూస్తుండగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం లోకకళ్యాణార్థం నిర్వహించబడుతుందని జగదభిరాముడు అయినా శ్రీ రామచంద్రమూర్తి



కళ్యాణ మహోత్సవాన్ని జరిపించే, కన్నులారా చూసే అదృష్టం కలగడం మన పూర్వజన్మ సుకృతం అని వారి తెలిపారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఉపసర్పంచ్ మన్యం రమేష్, గ్రామశాఖ అద్యక్షులు పెద్దింటి మధు, ఆలయ కమిటీ సభ్యులు సోమన్న, మన్యం శంకర్, ప్రసాద్, శ్రీకాంత్, శ్రవణ్, రమేస్, సతీష్, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 30:**
హాలియా మున్సిపాలిటీలోని రామాలయంలో గురువారం నిర్వహించిన శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, కెవీ రామారావు, మన్నెం రంజిత్‌యాదవ్, వర్ర వెంకట్‌రెడ్డి, చిట్టిపోలు యాదగిరి, చంద్రశేఖర్‌గౌడ్, అల్లి పెద్దిరాజు, వడ్డే సతీష్‌రెడ్డి, మధుబాబు, నరేంద్రరావు, చిన్న రాములు, ఎల్లయ్య, సైదులుగౌడ్, రఘు, ఫోటో స్టూడియే వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**పెన్‌పహాడ్, మార్చి 30, ప్రభాతవార్త:**
శ్రీరామ నవమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కళ్యాణం గురువారం పురోహితులచే నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల విగ్రహాలకు శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలను అలంకరింపజేసి పురోహితుల వేద మంత్రాల మధ్య కళ్యాణం జరిపించారు. అంతకుముందు సీతమ్మ తల్లి, రాములోరి విగ్రహాలను విడిచి ఇంటి నుండి ఆలయం వద్దకు తరలింప జేసి ఆయా గ్రామాల సర్పంచులు దంపతులు పిటలపై కూర్చొని భక్తి శ్రద్దలతో సీతారాముల వివాహం జరిపించారు. నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించి ఆలయాల వద్దకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఆలయాలు కిక్కిరిసాయి రాత్రి సమయంలో పుర వీదుల గుండా విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా జరిపించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా భక్తులు కట్నంకానులకు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, సర్పంచులు మామిడి వెంకన్న, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు దాచేపల్లి సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**అర్వపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు సంరద్భంగా సీతారాముల కళ్యాణం ఉత్సవ కార్యక్రమంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర లింగరాజు, మన్నే గోవర్దన్ సుజాత, కంచర్ల నరసింహాచారి స్వరాజ్యం, వార్డు సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య దేవాలయంలో: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి భారీ విరాళం

**పెన్‌పహాడ్, మార్చి 30, ప్రభాతవార్త:**



దేవాలయానికి బారి విరాళం అందించడం అభినందనీయమని ఆలయ నిర్మాణం కర్త, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి, శివాలయం, దుర్గా మహేశ్వరి దేవాలయాల నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దాత దొంగరి బిక్షమయ్య అలియాస్ బజారయ్య దర్మపత్నీలు లింగమ్మ, సైదమ్మలు రూ.101016 బారీ విరాళాన్ని నాగేశ్వరరావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాత దొంగరి బిక్షమయ్య మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం కోరకు దాతలు సహకరించాలని కోరారు. ఆలయాల నిర్మాణం కొరకు ప్రతి ఒక్కర సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, మల్లెపల్లి రామయ్య, అర్తి కేశవులు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, మల్లెపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంతోపాటు, వాసాలమర్రి, మదాపూర్, వెంకటాపూర్, దత్తాయిపల్లి, తిరుమలాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం సీతారాముల వారికి పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలంకరణ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనంతరం వేద మంత్రో చేరణాలతో వేద బ్రహ్మణులు కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని స్వామి వారిని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ముత్తినేని గంగాధర్ శోభ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు



అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, పెండెం సునీత శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ విజయ, డొంకని రాజు గౌడ్ రమ్య, దుగ్యాల రవి హరిత, కుమ్మరి నవీన్ కుమార్ శోభారాణి, బోడ జంగయ్యరాజు నాగరాణి, పడాల శ్రీకాంత్ స్వామతి, ఆకుల రాములు ఎల్లమ్మ, బోరెడ్డి సంజీవరెడ్డి సరోజన, కందుకూరి నాగరాజు వాసవి, ఆకుల రాజయ్య విజయలక్ష్మి, నాగపురి సాయితేజ, సాయి సూర్య హాస్పిటల్, వినాయక ట్రేడర్స్ వారి సహకారంతో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు రమాకాంత్ శర్మ, కొరిడే ప్రదీప్ శర్మ, దేవాలయ పురోహితుడు శ్రీపాద ఆత్రేయ, డిసిసి జిల్లా ఉపా ధ్యక్షుడు వెలగఅల రాజయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ జెడ్పిటిసి రంగ శంకరయ్య, ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, కందుకూరి చలమయ్య, కళాశికం అమరేందర్, ఆకుల దేవయ్య, పడాల లక్ష్మీకాంత్, కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల వెంకటేషన, సోముల మల్లేష్, నవీన్, కృష్ణ, కూరెళ్ళ గురువయ్య, కొక్కొండ లింగయ్య, డాక్టర్ చెన్న కిష్ణయ్య, కళాసికం జగదీష్, కళాసికం వికాస్, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సభ్యులకు ఘనసన్మానం

మోత్కూరు, ప్రభాతవార్త :



రెడ్ క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్‌గా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డిని, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ చారి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డిలను రైతు బంధు కోఆర్డినేటర్ తీపి రెడ్డి మేఘారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతల విజయభాస్కర్‌రెడ్డి, బీసు మత్స్యగిరి, పోచం యాదగిరి, తమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో పర్యటించనున్న మంత్రి జగదీష్‌రెడ్డి,ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

మోత్కూరు, ప్రభాతవార్త :



నేడు అనగా శుక్రవారం మోత్కూరు మండలంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్ పర్యటించనున్నట్లు మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 గంటలకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

శ్రీరామ నవమి వేడుకలు మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం మహోత్సవంలో మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో కొరటికంటి సత్యనారాయణ అనసూయ, వినోద్‌కుమార్ గౌడ్ లాస్య, విజయ్ చందర్ గౌడ్, శరణ్య కుటుంబ సభ్యులచే అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందేపల్లి, చామాపూర్ గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గంలో ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పాల్గొనగా, చామపూర్‌లో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో



మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. చందేపల్లిలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సీతారామచంద్ర స్వామివారిని పల్లకిలో ఊరేగించారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎంపీటీసీ

బొమ్మలరామారం ప్రభాతవార్త:



మండలంలోని చీకటి మామిడి గ్రామపంచాయతీ పరిధిలో గల కోదండరామ స్వామి ఆలయం ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా సోలిపేట గ్రామ మాజీ ఎంపీటీసీ మందల రామస్వామి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం ఎంపీటీసీ శ్రీహరి నాయక్, ఎస్సై వెంకన్న, ఆలేరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నందా రాజు గౌడ్, ధీరావత్ శంకర్ నాయక్, ధీరవత్ రమేష్ నాయక్, కట్ట రాజు గౌడ్, సోలిపేట గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ఉపేందర్ యాదవ్, మంచాల రవీందర్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల కేంద్రములో శుక్రవారం జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు, పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, గ్రామ శాఖ అధ్యక్షులు భూముల సుధీర్, ఎంపీటీసీ పన్నాల అంజి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగారెడ్డి, మోటకొండూర్ మండలం లోని జెడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మండల కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మండల మహిళా అధ్యక్షులు కమిటీ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, యూత్ విభాగం, విద్యార్థి విభాగం, సోషల్ మీడియా విభాగం, మండలం లోని అన్ని విభాగాల అధ్యక్షులు, సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తల అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని యాదయ్య కోరారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

బొమ్మలరామారం ప్రభాతవార్త:



ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా మండల కేంద్రంలో నిర్వహించారు. పంతులు గిరిధర్ శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం, అమ్మవారిని, శ్రీరాములవారిని ఎదుర్కోలు నిర్వహించి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం దాసరి సుధాకర్‌రెడ్డి, ఉప్పల శ్యాంసుందర్‌రెడ్డి, జూపల్లి బాలరాజ్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ గుదే బాల నరసింహా యాదవ్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగుల సత్యనారాయణ, కట్ట శ్రీకాంత్ గౌడ్, వంగ మధుసూదన్‌రెడ్డి, బేతాళ బాల నరసింహా, ఉప్పల మహేందర్‌రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, బండి మహేష్ గౌడ్, గ్రామ యువకులు, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐపిటిప జాతీయ కార్యదర్శిగా నర్సింహ

దేవరకొండ,30మార్చి,ప్రభాతవార్త:



ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శిగా దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సింహ ఎన్నికయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలోని డాల్టన్ గంజ్ పట్టణంలో మార్చి 17నుండి 19వరకు ఇప్టా 15వ జాతీయ మహాసభల్లో నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. మరో 7గురిని సభ్యులుగాఎన్నుకున్నారన్నారు. ప్రజానాట్యమండలికి సముచిత ప్రాధాన్యత దక్కిందని నర్సింహ తెలిపారు. సాంస్కృతిక ఉద్యమానికి పునర్జీవనం కలిగిస్తానని , కళారంగానికి పూర్వ వైభవం తెస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న తిరోగమన విధానాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర స్థాయిలో స్పష్టమైన సంస్కృతి విధానాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పల్లె నర్సింహ జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల సిపిఐ నాయకులు, కవులు, కళాకారులు ,రచయితలు, అభ్యుదయ వాదులు, పలు సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

# మోత్కూరులో ఘనంగా శ్రీసీతారామచంద్ర స్వామివారి కళ్యాణం

మోత్కూరు ప్రభాతవార్త:

శ్రీ సీతారామచంద్ర స్వామివారి శ్రీరామనవమిని పురస్కరించుకుని మోత్కూరు మండలం దాచారం గ్రామంలో సీతారామ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అక్కినేపల్లి వాసు దేవరావు, అక్కినేపల్లి నర్సింహారావు, అక్కినేపల్లి గోపాలరావు, అక్కినేపల్లి రాంమోహన్‌రావు, అక్కినేపల్లి అనంతగిరిరావు, అక్కినేపల్లి జగన్మోహన్‌రావు, రజితా రాజిరెడ్డి, సర్పంచ్, మాజీ సర్పంచ్ సూరారం యాదగిరి, ఎక్స్ ఎంపీటీసీ ఆకుల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ జినుకల మల్లయ్య, మాజీ సర్పంచ్ అండెం రాంరెడ్డి, బీజేపీ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

చిట్యాల, మార్చి 30 ప్రభాతవార్త



స్థానిక శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా రాములోరి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో జరిగిన ఈ కళ్యాణోత్సవంలో మున్సిపాలిటీ తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి రజిత దంపతులు అందజేశారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు లడ్డు ప్రసాదం, పులిహోర ప్రసాదం, వడపప్పు, పానకం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, శివాలయం చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాసులు, చందా రవీందర్, వనపర్తి వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, కోనేటి కృష్ణ, పందిరి రమేష్, వాసా రామ్మోహన్, షీలా సత్యనారాయణ, శివకోటి యాదగిరి, బుస శ్రీనివాస్, నాంపల్లి శ్యాంప్రసాద్, బెల్లి సత్తయ్య, బొబ్బరెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు, బుద్ధ కృష్ణమూర్తి, వేలుపల్లి రవీందర్, వేలుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, మార్చి 30 ప్రభాతవార్త



మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల లింగస్వామి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుంచి కింద పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు.అభిమాని మృత దేహాన్ని చూసి కన్నీటి పర్యాంతమయ్యారు. ఆయన వెంట పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, వార్డు సభ్యులు మెట్టు నాగశంకర్, మాజీ దేవాలయ చైర్మన్ గోపగోని నర్సింహా, వలిగొండ సోమయ్య, బట్టు అయిలేష్, ఆవుల సుందర్, కుక్కల మోహన్, ఆకుల వెంకన్న. అంతటి నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌పై ఎంపిడివోకు ఫిర్యాదు చేసిన సర్పంచ్

చండూరు,30మార్చి, ప్రభాతవార్త:



చండూరు మండల పరిధిలోని చామలపెల్లి గ్రామంలో కాటం రవి అనే కాంట్రాక్టర్ గ్రామ పంచాయితి నుండి ఎటువంటి అనుమతి లేకుండా తన ఇష్టానుసారం ప్రవర్తిస్తూ అక్రమంగా మోరీలను నిర్మిస్తున్నారని గ్రామ సర్పంచ్ ముడిగె ఎర్రన్న యాదవ్ ఆరోపించారు. ఈ విషయం పై తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గ్రామస్తులతో కలిసి స్థానిక ఎంపిడివోకు ఫిర్యాదు చేశారు. మంచి నీటి పైపులను ధ్వంసం చేస్తూ మోరి నిర్మాణం చేపడుతున్నాడని ,అడ్డుచెప్పిన గ్రామ ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని సర్పంచ్ ఎర్రన్నయాదవ్ అన్నారు. పనులను ఆపివేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.

# మండల వ్యాప్తంగా వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

చిట్యాల రూరల్, మార్చి 30 ప్రభాతవార్త



చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. వసంత రుతువు చైత్రశుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం, కర్కాటక లగ్నం అభిజిత్ ముహూర్తంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు.... శ్రీరామ నామస్మరణ మధ్య దశరథ మహారాజు కుమారుడు రఘువంశ తిలకుడు, నీలమేఘ శ్యాముడైన శ్రీరామచంద్రుడు, జనక మహారాజు కుమార్తె సీతాదేవిని వివాహమాడారు. కళ్యాణోత్సవానికి ముందు సీతారాముల విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరించి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పెళ్లి మండపాల్లో పురోహితుల మంత్రోచ్చరణలు, డప్పు, చప్పుళ్ల, మేళతాళాలు, భక్తుల రామనామస్మరణ మధ్య సంప్రదాయబద్ధంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవాన్ని జరిపించారు. జీలకర్ర, బెల్లం, మాంగళ్యధారణ వంటి పలు కళ్యాణ ఘట్టాలను కనులారా వీక్షించిన భక్తజనం తన్మయత్వం చెందారు. ఆయా దేవాలయాలు, పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయాలన్నీ పెళ్లిసందడిని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామి, అమ్మవార్లకు ఒడి బియ్యం పోసి పట్టు వస్త్రాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కట్నకానుకలు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు, బెల్లం పానకం వితరణ చేశారు. ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నసమారాధన చేశారు. భజన భక్త బృందంచే సాంస్కృతిక, భజన, మహిళలు కోలాట నృత్యాల కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఉత్సవమూర్తులను ఊరేగించారు. గుండ్రాంపల్లి గ్రామంలో గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ దంపతులు, ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు మధు సూదన్ - మాధురి దంపతులు సీతారాములు వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పురోహితుడు రాగిచేడు జయంత్‌కుమార్ కళ్యాణ తంతు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, మారగోని శివశంకర్‌గౌడ్, నమ్ముల విజయ్ కుమార్, బొడిగే లక్ష్మయ్య, బొడిగె లక్ష్మయ్య, బొడిగే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పేరేపల్లి గ్రామంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్ దంపతులు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దకాపర్తి గ్రామంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా ఎస్ఎంసి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ - కావ్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వం... రాములోరి కళ్యాణం

చిట్యాల రూరల్, మార్చి 30 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సీతారాముల కళ్యాణం గురువారం అత్యంత వైభవోపేతంగా నేత్రపర్వంగా నిర్వహించారు. సీతారాముల ఎదుర్కోలు నిర్వహించి పల్లకిలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, గుత్తా అమేందర్‌రెడ్డి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, కుంభం నర్సింహ, సుంకర బోయిన నర్సింహ, భిక్షం, వెంకన్న తదితరులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ డాక్టర్ మందుగుల విజయ్‌కుమార్, చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు దంపతులు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పీటలపై కూర్చుని కళ్యాణ తంతు జరిపించారు. ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుంగ రమేష్, మర్రి రమేష్, ఆర్ఐ యాదగిరి, టీచర్ వెంకన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, మార్చి 30 ప్రభాతవార్త



ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బద్దుల లింగస్వామి పెద్దకాపర్తిలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ హెల్పర్‌గా పనిచేస్తున్నారు. కాగా బుధవారం తన స్నేహితుడు కుమార్ ట్రాక్టర్ నడుపుతుండగా తాను వస్తానని చెప్పి లింగస్వామి ట్రాక్టర్‌పై డ్రైవర్ పక్కన కూర్చున్నాడు. ట్రాక్టర్ ప్రయాణిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు లింగస్వామి కిందపడడంతో టైరు అతనిపై నుండి వెళ్లింది. దీంతో లింగస్వామి(30)కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతుడికి భార్య సుమలత, ఇద్దరు కుమార్తెలు హస్విక, హరిణి ఉన్నారు. , డ్రైవర్‌పై కేసు నమోదు చేయాలని మృతుని భార్య సుమలత పోలీసులకు పిర్యాదు చేశారు.

## విగ్రహావిష్కరణకు బిల్యానాయక్‌కు ఆహ్వానం

చింతపల్లి,30మార్చి,(ప్రభాతవార్త:



మండల పరిధిలోని కిష్టారాంపల్లి గ్రామంలో ఏప్రిల్ 2వ తేదిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మెంబర్ కేతావత్ బిల్యానాయక్‌ను గురువారం గ్రామ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు.వారి విజ్ఞప్తి మేరకు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు బిల్యానాయక్ తెలిపారు. ఆయనను కలిసినవారిలో వారిలో స్థానిక ఎంపిటిసి దొంతం వెంకట్, నర్సింహారెడ్డి, గొడ్డటి రమేష్, నేరటి శ్రీకాంత్, నేరటి మల్లేష్, ఆవుల రమేష్, ఆవుల ప్రభాకర్, నిమ్మల నరేష్, అనిమల్ల లాబాన్,ఆవుల ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

## - సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

గరిడేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామాల్లో గురువారం కన్నులపండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనేక గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా సీతారాముల విగ్రహాలతో ఎదుర్కోళ్ల ఉత్సవం, ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేసవికాలం ప్రారంభం కావటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా షామియాలు, పందిళ్ల ఏర్పాటు చేశారు. మహిళలు, ఆడపడుచులు కోలాటాలతో, రామభజనలతో అలరించారు. మండలంలోని గరిడేపల్లి, కల్మల్‌చెర్వు, పొనుగోడు, ఎల్‌బినగర్, అప్పన్నపేట, లక్ష్మీపురం గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. అంతా రామనామంతో కీర్తనలతో నిండిపోయింది. గరిడేపల్లి, పొనుగోడు,



కల్మల్‌చెర్వు గ్రామంలో జరిగిన కళ్యాణోత్సవంలో హుజుర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎం పిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దంపతులకు శాలువలతో సత్కరించారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఎంతో వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడకల్లో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, జోగు అరవిందరెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు ఆలయాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

ఆలేరు, మార్చి 30, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటి 6వ వార్డు బహదూర్ పేటలో గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం సీతారాముల వారికి పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలంకరణ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ మండపానికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కుల్ల వెంకటేష్ దంపతులకు, అంకిరెడ్డి కృష్ణ దంపతులకు బ్రహ్మణులు శేఖర్ పంతులు కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఒడి బియ్యం సమర్పించారు. భక్తులు తమ కోరికలను నెరవేరాలని అమ్మవారిని స్వామి వారిని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కుండే సంపత్,



వట్టిపల్లి శ్రీనివాస్, కుల్ల సిద్దులు, కమ్మంపల్లి శ్రీరాములు, వస్పరి బాలయ్య, దొంతుల ఎల్లేష్, పల్లె మహేష్, కుల్ల శ్రీశైలం, వెంకట్, దొంతుల సరేష్, జెట్ట వెంకటేష్, రాములు, రాయపురం సుధాకర్ తదతరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

నేరేడుచర్ల టౌన్ 30 ప్రభాతవార్త

శ్రీరామనవమి సందర్భంగా నేరేడుచర్లలో గురువారం వీధివీధినా సీతారాముల కళ్యాణ మహోత్సవాలను వేద మంత్రాలతో కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద గల కోదండ రామాలయం, అయోధ్య రామాలయం, విద్యానగర్, శివాజీనగర్, శివాలయం జాన్‌పహాడ్ రోడ్డులోని ఎస్ఆర్‌కె అపార్టుమెంటులో కళ్యాణ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సువిశాలమైన ప్రదేశంలో సుమారు 2 కోట్ల పై చిలుకు వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రామాలయ స్థలంలో మొట్ట మొదటిసారిగా సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా వేలాది భక్తుల నడుమ జరిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొన్నారు. కళ్యాణాలు నిర్వహించిన ప్రతి చోట అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఊరేగింపు చేశారు.



ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, వైస్ చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రమాణస్వీకార మహోత్సవం


నేరేడుచర్ల టౌన్ 30 ప్రభాతవార్త

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటికి నూతనంగా నియామకమైన కమిటి ఈ నెల 31న శుక్రవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. మార్కెట్ కమిటి చైర్మెన్‌గా నాగండ్ల శ్రీధర్, వైస్ చైర్మెన్‌గా సోమగాని మురళి, డైరెక్టర్లుగా నాగార్జున, బాలు, రఫీ, పాపయ్య, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ, జాన్‌రెడ్డి, సైదిరెడ్డి, సైదులు, జ్యోతి, శ్రీనివాస్‌రెడ్డి, వినయ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, వజ్రం సత్యనారాయణలు నియామకం కాగా నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ప్రమాణస్వీకారం అనంతరం బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



# అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేత

ఆలేరు, మార్చి 30, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బెడ్‌రూం ఇండ్లను అర్హులకు కేటాయించాలని దరఖాదారులు ఆరోపించారు. గురువారం కౌన్సిలర్ గుత్తా శమంతక రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాల సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు మాట్లాడుతూ ఆలేరు ఎమ్మార్వో రామకృష్ణ మాకు అన్యాయం చేస్తున్నారని ముగ్గురి లీడర్ల ముందు డ్రా తీశారని అబద్దాలు పలుకుతున్నారని మాకు రావలసిన ఇండ్లను మాకుక కేటాయించకుండా, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ప్లాట్లు, ఉన్నవారికి మాత్రమే కేటాయించారని, స్థానికులకు కేటాయించకుండా నాన్ లోకల్‌కు అర్హులా గుర్తించారని పేర్కొన్నారు. అదేమని అడిగితే కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ, బాగ్యమ్మ, డి సునీత, సంతోష, మంజుల, సఫియా, బహిమ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సీతారామ కళ్యాణం

ఆలేరు, మార్చి 30, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో కనకదుర్గ మాత ఆలయంలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికంగా పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకరించారు. అన్నదానం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి పరపతి సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీను, ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్, అయిత వెంకటేష్, చోలేటి కనకభూషణం, బెలదే సంతోష్, పొద్దుటూరి, మల్లికార్జున్, పద్మ, కృష్ణ, వైశ్య సంఘం నాయకులు పసుపునురి వీరేశం, గార్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను ఏప్రిల్ 11వ తేదీన నిర్వహించనున్నారు. కల్యాణోత్సవాల వాల్ పోస్టర్లను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాస్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, మైసమ్మ ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఇట చిట్టేడి వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రముఖులు తదితరులున్నారు.

# తోపుచర్లలో ఘనంగా సీతారాముల కళ్యాణం

మాడ్గులపల్లి, మార్చి 30 ప్రభాతవార్త

మాడ్గులపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం శ్రీరామనవమి వేడుకలలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. శ్రీఆంజనేయస్వామి దేవాలయం నుంచి సీతారామలక్ష్మణులు ఆంజనేయుల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచి వచ్చి గ్రామ పురోహితులు బార్వాది వేణుగోపాలశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ కన్నులపండువగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా అందమైన కళ్యాణ మండపాలను ఏర్పాటుచేసి రంగురంగుల పూలతో అలంకరించారు. సీతారాముల కళ్యాణంలో గ్రామస్తులు, మహిళలు, పెద్దసంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో



సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు పులిహోర, తీర్థప్రసాదాలు, వడపప్పు, పానకాన్ని పంపిణీ చేశారు. సీతారాములకళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ మంగయాదగిరి రమణ, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, సునీత, కసిరెడ్డి బిక్షంరెడ్డి,



విజయ, బొడ్డు లింగయ్యనాగమ్మ దంపతులతో పాటు గడ్డం పురుషోత్తంరెడ్డి, గడ్డం శ్యామసుందర్ రెడ్డి, కత్తి శ్రీనివాస్, వంటెద్దు సైదిరెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, బట్టు సత్యనారాయణ రెడ్డి, గార్లపాటి సత్యనారాయణ విజయలక్ష్మీ, వందనపు రామ్మూర్తి, రాచూరి అంజి, రాచూరి రవికుమార్; సంకలమద్ది మధుసూధన్ రెడ్డి, కట్టా కార్తీక్‌రెడ్డి, యేరెడ్ల సతీష్‌రెడ్డి, వేముల బక్కయ్య, వేముల లక్ష్మణ్, వంటెద్దు వెంకటరెడ్డి, మంగల వెంకులు, ఉగ్గం రామకృష్ణ, బొప్పని రాంబాబు, పగిళ్ల రాంబాబు, వల్లపుదాసు గౌతమ్, వల్లపు రాములు తదితరులు పాల్గొన్నారు.

### గున్‌రెడ్డి గూడెంలో...

మాడ్గులపల్లి మండలంలో తోపుచర్ల గ్రామపంచాయితీ పరిధిలోని గున్‌రెడ్డి గూడెంలో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు బార్వాది వేణుగోపాలశర్మ వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణాన్ని కనులవిందుగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,పానకం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గున్‌రెడ్డి రమణారెడ్డి, గున్‌రెడ్డి అంజిరెడ్డి, గున్‌రెడ్డి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోడి కల్యాణ వేడుకలు..

చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని గాంధీ పార్కులో శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎటు చూసినా పోటెత్తిన భక్తజన జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత ్చరణల మధ్య శ్రీరామచంద్రుడు సీతమ్మ మెడలో ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మలు మాంగళ్యదారణ గావించారు. గాంధీ పార్కు ఆవరణ భక్తజనంతో పులకించింది. సాంప్రదాయ బద్దంగా తలంబ్రాల ఊరేగింపు, ఎదుర్కోళ్ల అనంతరం కల్యాణ పందిరికి సీతారాములను తోడ్కోని వచ్చారు. ఆలయ గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను బహుకరించగా



గట్టు లక్ష్మీ - రవిగుప్తాల దంపతులు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణం కడు కమనీయంగా జరిగింది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కల్యాణ పందిరిలో పట్టు వస్త్రాలతో సీతారాములు దేదీప్య మానంగా వెలిగిపోతూ కల్యాణాన్ని ఆలయ గౌరవ అధ్యక్షురాలు వెన్‌రెడ్డి రాజు-సంధ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి-కరుణశ్రీల దంపతులచే కల్యాణోత్సవాలను నిర్వహించారు. వేలాది మంది కరతల ధ్వనుల మధ్య దేవతామూర్తుల కల్యాణ వేడుకలను కడు కమనీయంగా నిర్వహించారు. ఈ కల్యాణ



వేడుకలకు ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవాలకు సహకరించిన ప్రముఖులు, దాతలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కల్యాణ అనంతరం ఆలయ వెనుకభాగంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలనును ప్రతిష్టింపజేసి పట్టణ పురవీధుల గుండా కన్నుల పండగ్గ ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కల్యాణోత్సవాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు డా॥రావుల మాదవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణగుప్తా, జక్కర్తి శేఖర్, పస్తం గంగరాములు, దాడి పద్మ-సురేందర్‌రెడ్డి, అయ్యప్ప దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు

బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త

బీబీనగర్ మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా గురువారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి, కొండమడుగు, మట్టుగూడెం, జమీలాపేట, మహాదేవపురం, చిన్న రావుపల్లి, రాఘవాపురం, రహీంఖాన్ గూడెం, పడమటి సోమారం తదితర గ్రామాల్లో శ్రీరామ నవమిని పురస్కరి ంచుకుని బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర ్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన





కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, గోరుకంటి బాలచందర్, కడెం లతా రాజేష్‌బాబు, చింతల సుదర్శన్‌రెడ్డి, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, పల్ల రాంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, నివాస్‌రెడ్డి, వాకిటి బస్వరెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్ తదితరులున్నారు.

# స్వరి శంకరయ్యను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

ఆలేరు, మార్చి 30, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యకు ఇటీవల పీర్జాదిగుడ శ్రీకర్ హాస్పిటల్‌లో శ్రాస్త చికిత్స చేయించుకుని సందర్భంగా గురువారం ఆలేరు యువజన నాయకులు ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పరామర్శించారు. వారి వెంట ఆలేటి అనిల్, మన్నేం సంతోష్, బింగి గణేష్ తదితరులు ఉన్నారు.

# లింగోజిగూడెంలో కన్నుల పండుగగా శ్రీరామన నవమి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. లింగోజిగూడెంలోని శివ మహాదేవ ఆలయంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా నిర్వహించిన కల్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతితని దాసు-లక్ష్మమ్మ, పోలెపల్లి ఇస్తారి-మారమ్మ దంపతులు కల్యాణం నిర్వహించగా వేడుకల్లో మాజీ సర్పంచు రామనగోని శంకర్, పంతంగి లక్ష్మీనర్సింహారావు, దాసోజు భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, కొండపురం దుర్గయ్య, కడారి ఐలయ్య, ఊదరి రంగయ్య, పర్నె అంజిరెడ్డి, పోలెపల్లి భాస్కర్, పల్లె వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని సీతారామాలయాల్లో శ్రీరామ నవమి కల్యాణ వేడుకలను కడు కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో విద్యా, ఉపాధిపై ఇంటింటి సర్వే

బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణా మహిళా కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం బ్రాహ్మణపల్లిలో గురువారం నిర్వహించారు. యూనిట్ -1 ప్రత్యేక శిబిరం నాలుగు రోజుల్లో భాగంగా విద్యా, ఉపాధి సంబంధించిన ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పిఓ, వాలంటీర్స్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి సభ్యుల వివరాలు, విద్యావంతులు కానీ వారు, నిరుద్యోగులు, డ్రాప్ ఔట్స్



కారణాలు, ఉపాధి అవకాశాలు, భవిష్యత్తు ఉపాధి ప్రణాళికను, ఆదాయ వనరులకు సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామ ప్రజలు చాలా బాగా సహకరించి వివరాలను అందించినట్లు తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు సురకంటి సత్తిరెడ్డి, ఉప సర్పంచు వడ్డే సదా లక్ష్మీ, ఎంపిటిసి కొలను సత్యమణి, కళాశాల ప్రిన్సిపల్ డా॥ఆర్.పాంగురంగ శర్మ, ప్రొగ్రాం ఆఫీసర్ డా॥విజయలక్ష్మీ తదితరులున్నారు.

# గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవం

బీబీనగర్, మార్చి 30 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్స్ లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, మాజీ సర్పంచు సుర్వి వేణుగౌడ్, శివగల్ల ఇస్తారి, బండమీది జంగయ్య, ఆరుముల్ల జహంగీర్, కడెం జంగయ్య, వార్డు సభ్యులు వాకిటి సత్యనారాయణరెడ్డి, దేశం శ్రీకాంత్, కడెం కుమార్, పాండురంగ, కడెం జంగయ్య, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, చెరుకు భాస్కర్‌గౌడ్, కడెం బీరప్ప, భాస్కర్, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్, పెంటబోయిన వెంకటేశం, కిరణ్‌కుమార్, కురిమిండ్ల భాను, మోటె మహేష్, గుండ్ల మహేష్, భువనగిరి భాను, బత్తుల సాయికుమార్, పవన్, సాయి, మణి తదితరులున్నారు.

# ఘనంగా జెడ్పీటిసి ప్రణిత పింగల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, మార్చి 30 (ప్రభాతవార్త)



యాదాద్రి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ గోళి ప్రణిత పింగల్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్‌గౌడ్, వార్డు సభ్యులు రొడ్డ యమున నరసింహ, నెల్లుట్ల ప్రశాంతి, శ్రీశైలం, మంగ లత లింగేష్, పొట్ట అంజి, దారారి సుజాత రవి, పొట్ట పక్కీర, కుశంగుల గణేష్, రొడ్డ శ్రీను, పిట్టల శ్రీనివాస్, ఎర్రోళ్ల కృష్ణ, పొట్ట వెంకటేశం తదితరులున్నారు.

**పింగలన్న సేవాదల్ ఆధ్వర్యంలో..**

జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జైనపల్లి గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు పింగల్ అన్న సేవాదళ్ ఆధ్వర్యంలో జెర్సీలను బహుకరించారు. కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, తుమ్మల నర్సింహారెడ్డి, ఎలుగల నరేందర్, ఓవల్దాస్ మహేష్, వేముల శ్రీకాంత్, కాసుల అజయ్‌కుమార్, ఉప సర్పంచు రమేష్, సక్కిర్తి కుమార్, హరిబాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఘనంగా రాములోరి కళ్యాణం



నార్కట్‌పల్లి, మార్చి 30 (ప్రభాతవార్త)

మర్యాద పురుషోత్తముడు శ్రీ రామచంద్రమూర్తి కళ్యాణోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో రాములోరి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆలయ అర్చకులు భీష్మాచారి బృందం అర్చకత్వంలో ఉదయం నుండే స్వామి వారికి సుప్రభాత సేవ,అభిషేకార్చనలు నిర్వహించిన అనంతరం స్వామి అమ్మవార్లను వధువరులుగా అలంకరించి వేద మంత్రోచ్ఛరణతో మంగళవాయిద్యాల నడుమ మండపంలో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులు వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.కళ్యాణోత్సవం అనంతరం తీర్థ ప్రసాదాలు ,అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో చైర్మన్ నర్రా నర్సిరెడ్డి, గ్రామ సర్పంచ్ గోసుల భ ద్రాచలం , పాలక వర్గం సభ్యులు మరియు ఆలయ ధర్మకర్తల బృందం మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో స్వామి వారి దివ్యకళ్యాణోత్సవం

## ఘనంగా రామనవమి వేడుకలు

నార్కట్‌పల్లి, మార్చి 30 (ప్రభాతవార్త)

శ్రీ రామనవమి సందర్భంగా లోకకళ్యాణార్థం మానవ అవతారం ధరించిన శ్రీమహావిష్ణువు మానవాళికి ఆదర్శంగా నిలిచిన మర్యాద పురుషోత్తముడు, కళ్యాణ రాముని సీతామాతతో దివ్య కళ్యాణోత్సవం మండలంలంతటా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.నార్కట్‌పల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి దివ్యకళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.గురువారం తెల్లవారుఝామునుండే స్వామి వారికి నిత్యకైంకర్యాల అనంతరం ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి సంత్‌కుమారాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకార్చనలు వేదమంత్రాలతో నిర్వహించారు.ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీత మరియు అభివృద్ధి కమిటి సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లను భక్తజనరంజకంగా చేశారు.ఉదయం భక్తుల ఆనందోత్సాహాల మధ్య స్వామి వారి ఎదుర్కోలు వైభవంగా జరిగినవి.అనంతరం ఆలయం పక్కనే ఉన్న కళ్యాణ మండపంలో స్వామి అమ్మవార్లను వధువరులుగా అలంకరించి వేంచేయింపజేశారు.అర్చకులు కళ్యాణ ఘట్టాలను వాటి ద్వారా భక్తులకు అందే ఫలితాలను వివరిస్తూ ఆద్యంతం భక్తులు భక్తిపారవశ్యంలో డోలలాడే విధంగా ఉత్సవ ఘట్టాన్ని నిర్వహించారు.స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు అమ్మవారికి స్వామి వారికి బట్టలు, పుస్తెలు, మెట్టెలు అందజేశారు.గ్రామస్థులు తలంబ్రాలను అందజేశారు.కళ్యాణ ఉత్సవం అనంతరం తీర్థప్రసాదాలను,అన్నప్రసాద వితరణ నిర్వహించారు.భక్తులు డబ్బు మరియు వస్తు రూపేణా కళ్యాణ ఉత్సవాలకు సహకరించినందుకు ఆలయ చైర్మన్ మరియు కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఐతరాజు రమేష్, దాచేపల్లి రవీందర్, పాల్వాయి



భాస్కర్ రావు, యాదగిరి రెడ్డి, కొప్పు నర్సింహ్మ, దోసపాటి రఘు, వేణు, కోటయ్య, సత్యనారాయణ, పసునూరి పాండురంగయ్య, దయాకర్, రవీందర్, బిల్లకంటి శ్రీకాంత్, బెల్లి దశరథ, ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, దుబ్బాక పావని శ్రీధర్, ఆలయ కమిటి సభ్యులు,భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.రామనవమి వేడుకలలో భాగంగా మండలంలోని చౌటబావి, మాండ్ర, జువ్విగూడెం, యల్లారెడ్డిగూడెం, నైబాయి, అమ్మనబోలు, తదితర గ్రామాలలో స్వామి వారి దివ్యకళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించారు.భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి అమ్మవారిని కొలుచుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 30 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండలంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. నారాయణపురంలోని నిర్వహించిన కళా్యణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులున్నారు. అదే విధంగా అన్ని గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# సీనియర్ నాయకునికి ఘన నివాళి

నార్కట్‌పల్లి, మార్చి 30 (ప్రభాతవార్త)



మండల సీనియర్ నాయకులు పుల్లెంల కృష్ణ అకాల మరణం చెందగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి మరియు ఇతర నాయకులు ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో నాయకులు యానాల రాంరెడ్డి, జెరిపోతుల భరత్, పుల్లెంల యాదగిరి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# నారాయణ తల్లికి ఘననివాళులు



నార్కట్‌పల్లి, మార్చి 30 (ప్రభాతవార్త)

నార్కట్‌పల్లిలో ఎంతో కాలంగా ఆర్‌ఎంపిగా సేవలందిస్తున్న డా॥మార్క నారాయణ తల్లి అకాల మరణం చెందగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరామర్శించారు.వారి వెంట వడ్డెగోని నర్సింహ్మ,పాల్వాయి ప్రసాద్,దొడ్డి నర్సింహ్మ, బొబ్బిలి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్యకు నివాళులు అర్పించిన వేముల

నార్కట్‌పల్లి, మార్చి 30 (ప్రభాతవార్త)



అనారోగ్యంతో మృతి చెందిన నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన సనియర్ నాయకులు పుల్లెంల కృష్ణయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం.గురువారం వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట పుల్లెంల అచ్చాలు,వేముల నర్సింహ్మ,రాజశేఖర్ రెడ్డి, సట్టు సత్తయ్య పశుపతి, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కళ్యాణోత్సవంలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, మార్చి 30 ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాముని ఆదర్శంగా తీసుకుని నాయకులు సుపరిపాలన అందించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పల్లె చంద్రశేఖర్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, బొడిగె నర్సింహ్మా, ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, నల్లబోతు సత్తయ్య, చేరుపల్లి రఘుపతి, విజయ్ కుమార్, శ్రీనివాస్, ఈపూరి నర్సింహ్మా, బొడిగ స్వామి, మొదుగు శేఖర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య, బిజ్జాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొంపల్లి సైదులు, బింగి శ్రీనివాస్, మిర్యాల



నర్సింహ్మా, పున్న నాగార్జున, చొల్లేటి వెంకటాచారి, లక్ష్మణ్, చాడ రాజు, విశ్వనాధుల గణేష్, స్వామి, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

*నాగారం 30 ప్రభాతవార్త*

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకోని మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మ, మాచిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంకటరెడ్డిలు రాములోరి కళ్యాణాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టెలు డప్పు చప్పుళ్లతో సర్పంచ్‌లు రాములవారి గుడికి మోసుకెళ్లారు. అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురోహితుల సమక్షంలో కన్నుల పండుగగా నిర్వహించారు. మల్యాల అశోక్ దంపతులు, కృష్ణమూర్తి, లింగమల్లు, ఉప్పలయ్య, ఉప సర్పంచ్ మహేష్, వీరమల్లు, పురోహితులు కాశి వేణు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారామ కళ్యాణం

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*

శ్రీరామనవమి సందర్భంగా తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి నవరాత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అనేక మంది భక్తులు హాజరై సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులతో పాటు బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, దీనదయాళ్, మూల వెంకటరెడ్డి, కొండ



సోమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపాల్టీ కౌన్సిలర్లు నరేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పోరేల్ల దాసు వర్ధంతి

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పోరేల్ల దాసు 5వ వర్ధంతిని సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ కామ్రేడ్ పోరేల్ల దాసు నాటి నైజాంకు వ్యతిరేకంగా దొరల భూస్వాములకు వ్యతిరేకంగా భీమ్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి, మల్లు స్వరాజ్యం ఆధ్వర్యంలో పేద ప్రజల విముక్తి కోసం ఎర్ర జెండాతో వీరోచితమైన పోరాటాలు చేశారని అన్నారు. దాసు 25 సంవత్సరాలు తొండ గ్రామ సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు తిరుమలగిరి మండల ఎంపిపిగా పనిచేసి



ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, జంబు దీప జన సమితి నాయకులు పత్తెపురం యాదగిరి, బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రభు, విద్యార్థి ఉద్యమ నాయకుడు కందుకూరి ప్రవీణ్, జయచందర్, కిష్టునాయక్, పోరేల్ల దాసు కుటుం సభ్యులు పోరేల్ల లక్ష్మయ్య, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:

## ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, మార్చి 30, ప్రభాతవార్త :*

గుర్రంపోడ్ మండలం కొప్పోలు గ్రామంలో ఏప్రిల్ 1వ తేదిన మరియు 3వ తేదిన గుర్రంపోడ్ మండలంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి వచ్చేస్తున్నారు. కావున గుర్రంపోడ్ మండలంలోని ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు హాజరై ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, వైస్ ఎంపిపి వజ్జ రామేశ్వరి ధనంజయ్య, ప్రధాన



కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, సర్పంచ్ చాడ చక్రవర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వీరాజ్, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, పానుగుండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేడుకల్లో చేయూత చైర్మన్

*నార్కట్‌పల్లి, మార్చి 30 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఎంతో వైభవంగా నిర్వహించిన శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దివ్యకళ్యాణోత్సవంలో నార్కట్‌పల్లికి చెందిన చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాముని గుణములను ప్రతి ఒక్కరూ అవలంబించుకుని మంచి సమాజ నిర్మాణానికి పాటుపడాలని ఆయన అన్నారు. యువత చేడు సావాసాలను మాని మంచి వైపు నడవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట మండల యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, రాగిరి శివశంకర్, నడింపల్లి నరేశ్, జనిగె వెంకన్న, జాల రమేశ్, మండల యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులు సుబిక్షంగా ఉండాలి - రమేశ్

*నార్కట్‌పల్లి, మార్చి 30 ప్రభాతవార్త*



శ్రీరామనవమి సందర్భంగా రాముని కృపతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని యువ నాయకుడు మాదగోని రమేశ్ గౌడ్ అన్నారు. గురువరాం యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీరాముల వారి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణమహోత్సవానికి హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ శ్రీ రామచంద్రమూర్తి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందంగా జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు , ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నాయకులు

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మున్సిపాల్టీ కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో సీతారాముల కళ్యాణ వేడుకలను నిర్వహించారు. పెళ్లి కొడుకు దంపతులుగా సామ ఆంజనేయులు, పెళ్లి కూతురు దంపతులుగా ఇమ్మడి సోమర్సయ్య కళ్యాణంలో పాల్గొని వేద మంత్రాలతో, ముత్యాల తలంబ్రాలతో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శర్విరాల సుధాకర్ దంపతులు, గుండా ఈశ్వరయ్య దంపతులు, తునికిపాటి రాంబాబు దంపతులు, ఉడుత శివకుమార్ దంపతులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

*గుర్రంపోడ్, మార్చి 30, ప్రభాతవార్త :*

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామం మరియు గుర్రంపోడ్, కొప్పోలు, నడికుడ, చేపూరు పలు గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా ఉదయం సీతారాముల వారికి పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలంకరణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు స్వామి వారికి ఊరేగింపుగా కళ్యాణ మండపానికి ఎదుర్కోలు చేస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచరణాలతో వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు తమ కోరికలు నెరవేరాలని అమ్మవారిని స్వామివారిని కోరుకున్నారు. పజా కార్యక్రమం అనంతరం స్వామి వారి సన్నిధిలో భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కొంతమంది స్వామి వారికి ముడుపులుగా కానుకలు చదివించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, గుడి కమిటి చైర్మన్ మాచిన కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు బొడ్డుపల్లి శ్రీరాములు, బొడ్డుపల్లి నరసింహ, కట్టబోయిన యాదయ్య, వెంకటాపురం, శ్రీను, బొడ్డుపల్లి తిరుమలేష్, నడ్డి యాదగిరి, జోగు వెంకన్న మరియు దేవాలయ శాఖ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో గులాబీ కండువ కప్పుకున్న బిజెపి కార్యకర్తలు

*గుర్రంపోడ్, మార్చి 30, ప్రభాతవార్త :*

పాశంవారిగూడెంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు జిల్లా బిసి సంఘం కార్యవర్గ సభ్యులు ముష్టిపల్లి లింగస్వామి, అందుగుల రాములమ్మ, జాల అంజయ్య, బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో జాయిన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, జెడ్పీటిసి గాలి సరిత రవికుమార్, రామారావు, గుర్రంపోడ్ సర్పంచ్ ఎస్‌కె సైదిమియా, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావుల బాస్కర్, ఉట్లపల్లి సర్పంచ్ ఎస్‌కె. మదర్, జివ్వుగూడెం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ పగిళ్ళ లాలయ్య, ఎంపిటిసి మునంగి కృష్ణప్రసాద్, పాల్వాయి గ్రామ శాఖ అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వెంకటాపురం అచ్చాలు, మాజీ ఎంపిటిసి నల్ల శ్రీరాములు, వడ్లపల్లి మహేందర్‌రెడ్డి, పాల్వా యూత్ కన్వీనర్ బొడ్డుపల్లి తిరుమలేష్, యూత్ అధ్యక్షుడు బొడ్డుపల్లి రాంబాబు, వెంకటాపురం విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల వీడ్కోలు వేడుకలకి ముఖ్య అతిధిగా పాల్గొన్న నకిరేకల్ ఎంపిపి

## బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు

*నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :*

మండలంలోని తాటికల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం రోజు నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకల్లో నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి ఇక్కడే కలిసి చదివి ఇప్పుడు ఉన్న ఊరిని, స్నేహితులని వీడాలంటే విద్యార్థులకు చాలా బాధగావుంటది కాని తప్పదు, మీకు చదువు నేర్పిన మీ ఊరి రుణం తీర్చుకోవాలంటే మీరు మంచిగా చదువుకొని వున్నతస్థాయిలో స్థిరపడి మీ ఊరికి సేవచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికల్ ఎంపిటిసి సభ్యురాలు గాదగోని శ్రీలతకొండయ్య, మాజీ ఎంపిటిసి మిర్యాల చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ బిఆర్ఎస్ సైన్యం యువత పాల్గొన్నారు.



# ఐఐటి రామయ్య (సిఎల్‌బి) టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు

*నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :*

ఐఐటి రామయ్య (సిఎల్‌బి) మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ హైదరాబాద్ వారు రాష్ట్ర వ్యాప్తంగా 2023 సంవత్సరానికి నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో న్యూ విజన్ (తమ) పాఠశాలకు చెందిన మొత్తం ఐదుగురు విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అశోక్‌కుమార్ తెలియజేశారు. 7వ తరగతికి చెందిన కె. లోహిత స్టేట్ 2వర్యాంకు, 8వ తరగతికి చెందిన కె. హర్షిత్‌రెడ్డి స్టేట్ 5వ ర్యాంకు, 4వ తరగతికి చెందిన జి. వేదితారెడ్డి స్టేట్ 5వ ర్యాంక్, 3వ తరగతికి చెందిన జి. అవిక్ స్టేట్ 4వ ర్యాంక్, 2వ తరగతికి చెందిన టి. చేతన్ స్టేట్4వ ర్యాంకు, సాధించారని తెలియజేశారు. అదే విధంగా వందలోపు ర్యాంకులు 40 మంది విద్యార్థులు సాధించారని తెలియజేశారు. స్టేట్ ర్యాంకులను సాధించిన విద్యార్థులను సిఎల్‌బి కమిటిచే ఉస్మానియా యూనివర్సిటీలోని జరిగిన సన్మాన కార్యక్రమంలో ఐఐటి రామయ్య బృందంచే ఘనంగా సత్కరించారు. ర్యాంకర్లను ప్రశంసా పత్రాలు షీల్డులతో మరియు నగదు బహుమతులతో సత్కరించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు. తమ పాఠశాలలో జరిగే ఐఐటి మ్యాథ్స్ అండ్ సైన్స్ తరగతుల వల్లే ర్యాంకులు సాధ్యమైనవని ప్రధానోపాధ్యాయులు బి.అశోక్ కుమార్ తెలియజేశారు.



# శ్రీ వెంకటరమణ జ్యువలరీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం

*నల్లగొండ అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త :*

శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటరమణ జ్యువలరీ నిర్వాహకులు ఎల్వికుమార్, ఎల్వి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిలు పాల్గొని కళ్యాణ మహోత్సవానికి తిలకించి స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి. కుమార్ శైలజ, శ్రీనివాస్ సునీత గోపాల్ పద్మ దయాకర్ సరోజన,ఆనంద్ బాబు, శ్రీదేవి, శ్రావణ్, శ్రావణి కుటుంబ సభ్యులు పాల్గొని కళ్యాణ మ హోత్సవాన్ని తిలకించారు.



# నకిరేకల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా అక్కినపల్లి వీరస్వామి

*నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :*

2023 24 సంవత్సరానికి న్యాయవాదుల సంఘం నకిరేకల్‌కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా అక్కినపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులుగా దోడ సోమయ్య, కార్యదర్శిగా ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా వంగూరు వెంకన్న, కోశాధికారిగా బొబ్బల నరసింహారెడ్డిలు ఎన్నికైనారు. ఎన్నికల అధికారి గరిగంటి ఓంకార్ ప్రకటించారు.



# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

*మఠంపల్లి 30 ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను భక్తులు కన్నులపండుగగా జరుపుకున్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మఠంపల్లి లక్ష్మీనరసింహ్మా స్వామి ఆలయానికి శ్రీరామనవమిని పురస్కరించుకోని భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. రఘునాధపాలెం, పెద్దవీడు మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ప్రారంభించి స్వామి వారి కళ్యాణ మండపానికి తన వంతు సహకారం అందజేశానని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేస్తానని ప్రజలు తనకు తోడుగా ఉండాలని కోరారు. సాయంత్రం స్వామి గ్రామోత్సవం కార్యక్రమం వందలాది భక్తుల నడుమ కన్నుల పండుగగా జరిగింది. మాలపల్లిలోని కళ్యాణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమాలలో కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణ మహోత్సవములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :*



సీతారామ కళ్యాణ మహోత్సవములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ పట్టణంలో సాయిబాబా మందిరంలో వెంకటేశ్వర స్వామి గుడి శివాలయం ఆంజనేయస్వామి గుడిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొల్పారని అన్నారు. లోకకళ్యాణార్థం శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణం వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సర్వమత సమ్మేళనానికి ప్రత్యేకంగా నిలిచిన తెలంగాణలో ఊరుల జరుపుకుంటున్న శ్రీరామనవమి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని సీతారాముల దీవెనలు పొందాలని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ వెంకన్న నాయక్, సామా శ్రీనివాస్‌రెడ్డి, మెడికల్ పట్టణ అధ్యక్షులు మల్‌రెడ్డి సైదారెడ్డి, రావిరాల మల్లయ్య, వెంకటేశ్వర గుడి చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు ఆంజనేయ గుడి చైర్మన్ గజ్జల ప్రకాశ్ రావు శివాలయ చైర్మన్ రమేష్,సాయిబాబ గుడి చైర్మన్ యాద మధుసుదన్‌రెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో రామరాజ్యం

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, మార్చి 30 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో రామరాజ్యం నెలకొల్పారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా గురువారం ఆయన కురుమర్తిలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఊరూరా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై శ్రీసీతారాముల వారి దీవెనలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయం, శ్రీఉమా నాగలింగేశ్వరస్వామి దేవాలయంతోపాటు, కట్టంగూర్ లోని శ్రీరాంనగర్, మునుకుంట్ల, అయిటిపాముల, ఈదులూరు, పరడ, కలిమెర తదితర గ్రామాలతోపాటు మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవానికి పెద్దఎత్తున భక్తులు హాజరై తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామడుగు శ్రీనివాసశర్మ, రామడుగు అశ్విన్ కుమార్, చిన్న అయ్యగారు, పెండ్యాల శివప్రసాద్ శర్మ పాల్గొ నగా కట్టంగూర్‌లోని ఉమానాగ లింగేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన పూజల్లో టిపిసిసి పూర్వ కార్యదర్శి దైద రవీందర్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాద లింగస్వామి, వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, ఆలయ చైర్మన్ యర్కల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



# సమాచారం ఇచ్చిన హాజరుకాలేదు :బిఆర్ఎస్ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్

*మోతె, మార్చి 30 ప్రభాతవార్త*

సిరికొండలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీపీ, జడ్పిటిసి హాజరు కాలేదని పత్రికలలో వచ్చిన శీర్షిక మీద గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీపీ,జడ్పిటిసి గత రెండు సంవత్సరాల నుండి పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, బిఆర్ఎస్ మండలపార్టీ నుంచి ఒకటి రెండుసార్లు సమాచారం అందించిన హాజరు కాలేదన్నారు. అసెంబ్లీ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీకి పని చేసిన మోతె మండల ఎంపీపీ ఆశ శ్రీకాంత్‌రెడ్డి బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనం మీటింగ్ కు గైర్హాజరు అని కొన్ని పేపరులతో చిత్రా కరించడం హాస్యాస్పదం అని ,వారికి పార్టీ నుండి సమాచారం ఇవ్వలేదు. వారు ఏపార్టీలో పని చేస్తున్నారో తెలియదని. అంతేకాక వారు గత ఎమ్మెల్యే ఎలక్షన్ ముందు తెరాస పార్టీలో జాయిన్ అయి ఎమ్మెల్యే . బొల్లం మల్లయ్య యాదవ్ గారి భిక్షవల్ల వారిని ఎంపీపీగా ఎన్నుకోవటం జరిగింది. వారి యొక్క పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు, కొంగ లాంటి వారు కొంగ ఎక్కడ వరినాట్లు ఉంటే అక్కడి వెళ్ళినట్లు ఉంది వారి పరిస్థితి, ఎమ్మెల్యే సహకారంలో కాంట్రాక్టు పొంది సంపాదించుకొని, బిఆర్ఎస్ పార్టీ అధికారి కంగా జరిపే కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని. అలాగే జడ్పిటిసి ఎన్నికైన అతను గత 25 సంవత్సరాల నుండి ఏ పార్టీలో పని చేసిన గుర్తింపు లేదని,కాని ఈనాడు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దయ దక్షిణాలతో జడ్పిటిసిగా ఎన్నికై ఎందుకు పార్టీకి దూరంగా ఉంటున్నారో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కే అర్థం కావట్లేదన్నారు.దీనిపై మోతే మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి,మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పిట్టల నాగేష్,కారింగుల శ్రీనివాస్,భానోత్ దేవుల, వెంకన్న ,భోజ్య సీతారాములు,వెంకన్న, ఇండ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

## ....... శ్రీనివాస్

*దేవరకొండ,30మార్చి,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే గ్రామాలలో బూత్ స్థాయినుండి పార్టీని యువజన కాంగ్రెస్ నాయకులు బలోపేతం చేయాలని యూత్ జోడో బూత్ జోడో రాష్ట్ర ఇన్చార్జ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో కట్టకొమ్ము తండా, కొండభీమనపల్లి గ్రామాలలో నిర్వహించిన జరిగిన యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పోలింగ్ బూత్‌లను పటిష్టం చేయాలని , నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ బూత్ నుండి 5గురు చురుకైన యువకులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి బూత్‌లో గెలిస్తే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యం అని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని బూత్ కమిటిలను పూర్తి చేస్తే విజయం మనదే అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జ్యోతి పాండు నాయక్, కట్టకొమ్ము తండా సరనపంచ్ నేనావత్ శివయ్య, ఉప సర్పంచ్ మోతిలాల్ , మండల యువజన నాయకులు ఎర్ర నగేష్; మూడవత్ సాగర్ నాయక్, వెంకటేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రన్నుల పండుగగా శ్రీసీతారాముల కళ్యాణం

*కొండమల్లేపల్లి,30మార్చి,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో గల శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకుని స్వామివారి కళ్యాణం అంగరంవైభవంగా నిర్వహించారు. సీతారాములు ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు, పూలమాలలు,బంగారు ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక కళ్యాణ వేదికపై ఆసీనులను చేసి వేదమంత్రోచ్ఛరణలు, వాయిద్యాల నడుమ పురోహితులు శాస్త్రోత్తంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు కంకణధారణ, జీలకరబెల్లం, మాంగళ్యధారణ ముత్యాల తలంబ్రాలు, వంటి ఘట్టాలను శాస్త్రోత్తంగా వేద పండితులు నిర్వహించగా , అశేష జనవాహిని ఈ వేడుకలను తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకలలో జెడ్‌పిటిసి పసునూరి సరస్వతమ్మ, సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఆలయ కమిటి సభ్యులు నాయిని మాధవరెడ్డి, కార్యదర్శి బొడిగె బాలరాజ్‌రెడ్డి, అయిన శాస్త్రి, నీలా లక్ష్మయ్య,కామిశెట్టి పాండయ్య, తిరుమల్ రెడ్డి, నరేందర్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# నేడు కట్టంగూర్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

## మంత్రి జగదీష్‌రెడ్డి,బడుగుల,బండా,చిరుమర్తి రాక

*కట్టంగూర్, మార్చి 30 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని ఎంఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నాయకత్వంలో బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు జడ్పీటిసి తరాల బలరామ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు తెలిపారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ పార్టీ కుటుంబసభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు రానున్నారన్నారు.కావున పార్టీ కుటుంబ సభ్యులు ఉదయం 10గంటల వరకు కట్టంగూర్ పశువుల సంతకు చేరుకోవాలని కోరారు. కట్టంగూర్ మసీదు నుంచి ర్యాలీ ఉంటుందని, ఆతర్వాత ఎంఎస్ఆర్‌లో సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

# కల్యాణం.. కమనీయం.. రాములోరి కల్యాణం..

*కట్టంగూర్, మార్చి 30 ప్రభాతవార్త*



మండలంలోని మునుకుంట్లలో స్థానిక భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచి గడుసు అనితాసుధీర్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు పసుల సైదులు,స్వామివారి కళ్యాణంకి పట్టువస్త్రాలు,పుస్తె మెట్టలు సమర్పించిన బీజేపీ సీనియర్ నాయకులు నూకల శంకర్‌రెడ్డి,తేలుకుంట్ల వెంకటేశ్వర్లు,కంచర్ల శ్రీనివాసరెడ్డి,వార్డు మెంబెర్ గంగనబోయిన వీరాంజి,గ్రామస్తులు లొడంగి రాములు,పున్న పార్థసారథి, తండు సైదులు, కడారి అభిరామ్, వేముల సైదులు, పోషబోయిన లింగస్వామి, నల్ల వెంకన్న, పగిళ్ల అశోక్,తండు వెంకయ్య పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

*డిండి, మార్చి 30 ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలోని చెన్నకేశవ దేవస్థానం నందు శ్రీరాముల వారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి సేవలో పాత్రులయ్యాయారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మెన్ హనుమాండ్ల కేశవులు,సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, ఎంపిటిసిలు ఎ.టి.రాధికాకృష్ణ, బూషిపాక వెంకటయ్య, పున్న దినేష్, మేకల కాశన్న, బాథం శ్రీను, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, వావిళ్ళ సలయ్య, కాసం సురేష్ గాదె కుమారస్వామి,గడ్డమీది సాయి, బలుముల తిరుపతయ్య జూలూరి వెంకటేశం గుర్రం రాములు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*శాలిగౌరారం, మార్చి 30 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఏప్రిల్ 2న నిర్వహించనున్న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆత్మీ సమ్మేళనానికి మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన జ్ఞానసుందర్

అడ్డగూడూరు ప్రభాతవార్త:



## అనుమతి లేకుండా డ్రోన్లతో చిత్రీకరణించిన వారిపై కౌన్సిలింగ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



## మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న గట్టు తేజస్వి నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:



# అంగరంగ వైభవంగా జరిగిన పట్టాభిరాముని కళ్యాణం

వలిగొండ ప్రభాతవార్త:



-మచ్చాద్రిలో

-సంగెంలో

-వర్కట్పల్లిలో



-మొగిలిపాకలో

## రాజాపేటలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



## ఘనంగా సీతారాముల కళ్యాణం

గుండాల ప్రభాతవార్త:



## ఘనంగా శ్రీరామనవమి వేడుక..!

అడ్డగూడూరు ప్రభాతవార్త:



## స్వామివారి కళ్యాణంలో బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



# రామాలయంలో రమణీయంగా రాములోరి కల్యాణం

### పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

### కళ్యాణానికి హాజరైన కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ చైర్మన్

*నల్లగొండ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త*

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో సీతారామ చంద్రమూర్తుల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు, డప్పు వాయిద్యాల నడుమ సా ్వమి వార్లను ఆలయంలో నుండి కళ్యాణ వేదికకు తీసుకొచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి కల్యాణతంతు నిర్వహించారు. స్వామి వార్లకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రమాదేవి దంపతులు పట్టువస్త్రలను సమర్పించగా తలంబ్రాలను ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు తీసుకువచ్చారు. కళ్యాణానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి దంపతులు, ఎస్పీ అపూర్వరావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





### వేడుకల నిర్వహణలో నిర్లక్ష్యం:

తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన రామగిరిలోని రామాలయంలో గురువారం నిర్వహించిన వేడుకలలో ఆలయ అధికారులు, పాలకమండలి నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఆలయ చరిత్రలో ఇప్పటి వరకు ప్రతి శ్రీరామనవమి వేడుకలకు ఆలయమంతా చలువ పందిళ్లను ఏర్పాటు చేయడంతో పాటు భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నా కానీ అందరికీ సరిపోయే విధంగా అన్నదానం చేసేవారు. కానీ ఈ ఏడాది ఆలయంలో చలువ పందిళ్లకు బదులుగా షామియానాలను ఏర్పాటు చేయగా వాటిని ఒక్కరోజులోనే తొలగించే అవకాశం ఉంది. దీంతో పాటు భక్తులందరికీ సరిపోయే విధంగా అన్నప్రసాదం ఏర్పాటు చేయడంలో కూడా ఆలయ పాలకమండలి విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ చరిత్రలోనే ఎప్పుడూ ఈ పరిస్థితి లేదని భక్తులు వాపోయారు.

### ప్రోటోకాల్ రగడ:

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మధ్య అంతర్గతంగా నెలకొన్న ఆధిపత్య పోరు శ్రీరామనవమి ఉత్సవ ప్రోటోకాల్ వివాదంతో మరోమారు బహిర్గతమైంది. నల్లగొండ రామాలయంలో గురువారం తలపెట్టిన శ్రీరామనవమి ఉత్సవాల అధికారక ఆహ్వానంలో ఆలయ చైర్మన్, ఈవోలు ఆహ్వానితుల జాబితాలో ప్రోటోకాల్ పాటించకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఉత్సవాల ఆహ్వాన పత్రికలో గానీ ఆలయం ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేరు, ఫోటో లేకుండానే ముద్రించడం వివాదాస్పదమైంది. ప్రోటోకాల్ మేరకు గవర్నర్ తరువాత స్థానంలో ఉండే శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి పేరును, ఫోటోను పొందుపరచకపోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పర్యవేక్షణలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు. దీంతో కంచర్ల వర్గం దురుద్దేశ్యంతోనే ఆహ్వాన పత్రికలో సుఖేందర్‌రెడ్డి పేరును పెట్టలేదని గుత్తా వర్గీయులు భావిస్తున్నారు. ఉత్సవ ఆహ్వాన పత్రికలో, ఫ్లెక్సీలలో ప్రోటోకాల్ అనుసరించక తన పేరు, ఫోటో పెట్టకపోవడం పట్ల గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా తన అసహనాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. ఒకే గ్రామానికి చెందిన సుఖేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డికి మధ్య గతం నుండి నెలకొన్న వైరం తరుచూ బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లోనూ, అధికారక కార్యక్రమాల్లోనూ కొనసాగుతూనే ఉంది. తాజాగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల సన్నాహక సమావేశంలో కంచర్ల తన ధోరణిలో సుఖేందర్‌రెడ్డి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు గుత్తాకు తెలిశాయి. అలాగే తన తనయుడు అమిత్‌రెడ్డి హాజరైన చిట్యాల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీష్‌రెడ్డి హాజరు కాకుండా కంచర్ల తన నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనానికి మంత్రిని తీసుకెళ్లిన తీరు కూడా గుత్తా వర్గీయుల్లో అసహనం రేకెత్తించింది. ఇటీవల చోటుచేసుకున్న వరుస పరిణామాల నేపథ్యంలో కంచర్ల తన పట్ల కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడని భావిస్తున్న సుఖేందర్‌రెడ్డి రామాలయ ప్రోటోకాల్ వివాదాన్ని కూడా ఉద్దేశ్యపూర్వకంగానే చేసినట్లుగా భావిస్తున్నారు. తాజాగా కంచర్లకు, సుఖేందర్‌రెడ్డికి మధ్య రేగిన వివాదం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలను ఏ మలుపు తిప్పుతాయోనన్న ఆసక్తి క్యాడర్‌లో వినిపిస్తుంది. దీనికి తోడు ఆహ్వాన పత్రికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి పేరు కూడా ముద్రించకపోవడంతో మంత్రి అనుచరులు ఆలయ అధికారులను తీవ్రంగా మందలించారు. ఇలా అయితే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించినటుల సమాచారం.

# యాదగిరిగుట్టపై ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*





యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంనందు శ్రీసీతారామచంద్రస్వామి వారి వసంత నవరాత్రోత్సవములలో భాగంగా గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన పండితులు మాట్లాడుతూ .. శ్రీసీతారామ హనుమద్ మూలమంత్ర జపములు, దశశాంతి పంచసూక్త పారాయణములతో అభిషేకములు, ఆధ్యాత్మ రామాయణం పారాయణం, శ్రీసీతారామహనుమద్ మూర్తులకు అష్టోత్తర శతనామార్చనలు శ్రీసీతారామ చంద్రస్వామిల కళ్యాణ మహోత్సవం వేడుకలను ఆలయ సిద్ధాంతి, ప్రధానార్చకులు, అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్.గీత, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కా ర్డులో పేరుంటేనే ఆయుష్మాన్ భారత్‌కు అర్హత

### ఆయుష్మాన్ భారత్ అవకాశం కోల్పోతున్న కొత్త ధరఖాస్తుదారులు నేటితో ముగియనున్న గడువు

### మండలంలో 16383 ఆహార భద్రతా కార్డులు

*చిట్యాల రూరల్, మార్చి 30 ప్రభాతవార్త*

పేద, మధ్య తరగతి ప్రజలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు కార్పోరేట్ స్థాయిలో అందించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకానికి అర్హత ఉన్న కొందరు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆహార భద్రత(ఫుడ్ సెక్యూరిటీ) కార్డుదారులందరూ ఈ పథకానికి అర్హులు. కొత్త కార్డు కోసం ధరఖాస్తు చేసుకున్న వారు, తమ పిల్లల పేర్లను చేర్చాలని మరికొంత మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆహార భద్రత కార్డులు మంజూరు చేయలేదు. నేటితో గడువు ముగుస్తుండడంతో ధరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అర్హత ఉండడంతో కొత్తగా ధరఖాస్తు చేసున్న తమ పరిస్థితి ఏమిటని కార్డుల్లో పేర్లు లేని వారు ప్రశ్నిసు_న్నారు.

### రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు....

ఆయుష్మాన్ భారత్ కార్డు కలిగి ఉంటే దేశంలో ఎంపానెట్ చేసిన ఆసుపత్రుల్లో ఏడాదికి ఒకసారి రూ. 5 లక్షల వరకు 1886 రకాల వ్యాధులకు సంబంధించి కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు పొందవచ్చు. ఇది పేద ప్రజల వైద్యానికి వరం. ఆహార భద్రత కార్డుల్లో పేరు ఉండి, ఆధార్ కార్డు ఉంటే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుంటే ఇంటికే ఆయుష్మాన్ భారత్ కార్డు పంపిస్తారు. ఏదేని సందర్భంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లి అనారోగ్యానికి గురైనప్పుడు ఈ కార్డు కలిగి ఉంటే లబ్ది చేకూరనుంది.

### ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరేదెలా:



**నమ్ముల మమత,**

ఇప్పటికీ మాకు ఆహారభద్రత కార్డు లేదు. మాకున్న ముగ్గురు పిల్లల పేర్లతో కొత్త కార్డు కోసం మీ సేవలో ధరఖాస్తు చేసుకున్నాం. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆహార భద్రత కార్డు మంజూరు కాలేదు. దీంతో ప్రతి నెల నాతో పాటు ముగ్గురు పిల్లలకు సంబంధించిన కోటా చౌకధరల బియ్యం పొందలేకపోతున్నాం. కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎప్పుడు నమోదు అవుతాయో చెప్పలేని పరిస్థితి ఉందని అధికారులు బదులిస్తున్నారు. ఫలితంగా ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్‌లో పేర్లు నమోదు చేసుకునేందుకు నేడు గడువు ముగుస్తుండడంతో కార్డులు లేకపోవడంతో పథకాలకు దూరం కావాల్సి వస్తుంది. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి మంజూరు చేయాలి.

### ప్రభుత్వం మంజూరు చేస్తేనే:



**జక్కర్తి శ్రీనివాసులు, తహసీల్దార్,** కొత్త ఆహార భద్రత కార్డు కోసం చాలా మంది ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. మూడేళ్ల క్రితం కొన్ని రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశాము. ప్రభుత్వం మంజూరు చేసినప్పుడే నూతన కార్డుల జారీ, పేర్లను చేర్చడం వంటి ప్రక్రియ జరుగుతుంది. అప్పటి వరకు వేచి ఉండాలి.